స్థాపితము 1928 రిజిస్టరు నెం ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 244 :: హైదరాబాద్, సోమవారము 18 - 9 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

షికాగోవద్ద విమానం కూలి 36 గురి మృతి

షికాగో, సెప్టెం 17. ఈ ఉదయం షికాగోకు దక్షిణంగాఉన్న ఒక పొలంలో ప్రమాదానికి గురై కూలిపోయిన విమానంలో 36 మంది ఉన్నారనీ, అందరూ చనిపోయారనీ తెలుస్తున్నది. నార్తువెస్టు ఏర్ లైన్స్‌కు చెందిన యీ విమానం టాంపాఫ్లోరిడాకు ప్రయాణమై వెళ్తుండగా యీ ప్రమాదం జరిగింది.

చనిపోయినవారిలో 5 గురు వైమానికులుకూడా ఉన్నారు.

వేలం అమ్మకం

హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ వుత్తరువులప్రకారం ఖైరతాబాద్ కలెక్టర్ కార్యాలయములో 26-9-1961 మంగళవారం ఉ॥ 11-00 గంటలకు ప్రభుత్వముయొక్క జీప్‌కార్లు వేలం వేయబడును. వివరములకు సంప్రదించండి.

ఖుస్రూ & బ్రదర్స్,
బోనఫయిడ్ ప్రభుత్వ ఆక్షనీర్స్,
నయాపుల్. హైద్రాబాద్. ఫోన్: 4948 & 5101.

ఉత్తర రొడీషియాలో షాంబే-హామర్షెల్డ్ యుద్ధవిరమణ చర్చలు

షాంబేకు కొన్ని అగ్రరాజ్యాల మద్దతు

చాలా ఆశ్చర్యకరంగా ఉన్నదని విలేఖరుల సమావేశంలో శ్రీ నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

కటాంగా ప్రెసిడెంట్ మొయిస్ షాంబేకు కొన్ని అగ్రరాజ్యాలిస్తున్న మద్దతు చాలా ఆశ్చర్యకరంగా యున్నదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు విలేఖరుల సమావేశంలో మాట్లాడుచు అభిప్రాయపడ్డారు.

కటాంగాలో ఐక్యరాజ్యసమితి తీసికొన్న చర్యపట్ల అమెరికా అనుకూలముగా యున్నందుకు ప్రధాని సంతోషము వెలిబుచ్చుతూ ఇంగ్లాండులో కొందరు షాంబేను బలపరుస్తున్నందుకు విచారం ప్రకటించారు.

ఉత్తర రొడీషియా ప్రధాని సర్ రాయ్‌వెల్లెన్‌స్కీ విషయంలో శ్రీ నెహ్రూ తీక్షణంగా మాట్లాడుచు ఆయనకు నాలాంటి వారికి మధ్య చాలా భేదమున్నదని, యే విషయమైనా కూడ తామంగీకరించమని, రొడీషియా స్వాతంత్ర్యానికి ఆయన అడ్డుతగులుచున్నారని, ఉత్తర రొడేషియాకు స్వాతంత్ర్యమివ్వకున్న ప్రమాదము సంభవించే సూచనలున్నవని అన్నారు

కటాంగాలో భారత సేన పాత్రను గూర్చి బ్రిటిష్ పత్రికలు చేసిన విమర్శలను ప్రస్తావించి ఏమి జరిగిందో విచారణ జరిపించుటకు తాను సంసిద్ధమేనని, ఇదొక వ్యక్తిక్రమంగానో, అక్రమముగానో ప్రవర్తించిన సమస్యా దనీ, సమితి ఒక సంవత్సరానికి త్రిమే తీసుకోనున్న చర్యను తుదకు కాంగోలో శాంతిని పరిరక్షించేందుకై తీసికోగా దానిని సమర్థించిన విషయానికి సంబంధించినదని శ్రీ నెహ్రూ తెలిపారు.

పంజాబ్ సమస్య

పంజాబ్ సమస్యను గూర్చి మాట్లాడుచు సిక్కుల కష్టనిష్ఠురాలను విచారించేందుకై ఒక ఉన్నతాధికార సంఘాన్ని యేర్పాటు చేస్తానని, ప్రాంతీయ సంఘాల అధికారాలను విస్తృతం చేస్తానని తాను పార్లమెంటులో చెప్పిన విధంగా చేయుటకు అణుమాత్రమైనా వెనుకకు పోవుట లేదని శ్రీ నెహ్రూ ప్రకటించారు, పంజాబు సమస్య ఉన్నతాధికార సంఘానికి నివేదించాల్సింది కాదు. ఒక ఉన్నతాధికార సంఘమే గాదు, మరేసంఘానికి అది నివేదించబడుటకు వీలులేదు. అయినా అది సంఘానికి నివేదనీయాంశమో కాదో అదే నిర్ణయించాల్సి వుంది.

బెర్లిన్ సమస్య

రానున్న ఐక్యరాజ్య సమితి విషయమై మాట్లాడుచు అది బెర్లిన్ లేక జర్మనీ సమస్యలను తీసుకోవచ్చునని తాను భావించుట లేదన్నారు. అది శాంతి, సమరము సమస్యలను చేపట్టాల్సియుంది. ఇతర విషయాలు కూడ చర్చకు రావచ్చు.

బెల్గ్రేడ్ సమావేశం కొన్ని సత్ఫలితాలకుదారితీసిందని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు. మొత్తానికి శాంతి, సమర విషయంలోను, పలు రాజ్యతత్వ విషయంలోను ఫలితాలు మంచిగనే యుండినవన్నారు.

కాంగో సమైక్యతను వ్యతిరేకించుచున్న వారికి కటాంగాలో కొన్ని మైనింగ్ ప్రయోజనాలున్నాయి. ఇది వలసరాజ్య తత్వానికి ఒక వింత నిదర్శనం.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం

అన్ని విధాలైన అణ్వస్త్ర పరీక్షలను నిషేధించాలని భారతదేశం కాంక్షిస్తున్నది ఏనాడో వాటిని ఉత్పత్తి చేయు శక్తి భారత దేశానికి కలిగింది. అయినా అణు, హైడ్రోజన్ బాంబులను మనము వ్యతిరేకిస్తాం అట్టి ఆయుధాలను ఉత్పత్తి చేయమని యేనాడో స్పష్టంగా ప్రకటించాం.

జర్మనీ విలీనం యిపుడు సాధ్యమయ్యేదికాదని ఆయన అన్నారు పశ్చిమబెర్లిన్ తో సంబంధాలు యెప్పటివలెనే వుండుట మంచిది. బెర్లిన్ సమస్యవై ప్రపంచ యుద్ధం వస్తుందని నేను భావించను. అయినా యేమి జరుగుతుందో చెప్పలేము. బెర్లిన్‌ను పశ్చిమ జర్మనీతో కలుపుట కృశ్చేవ్‌కు గాని, తూర్పు దేశాలకు గాని అంగీకార యోగ్యం కాదు. అయినా కృశ్చేవు అభిప్రాయమేమో చెప్పలేము.

ఆఫ్రికాలోని భారతీయులు ఆఫ్రికా స్వాతంత్ర్యోద్యమంతో సంబంధం కలిగియుండుట మాంచిదని శ్రీ నెహ్రూ సలహా యిచ్చారు.

సామాన్య లిపిగా దేవనాగరి లిపి

భారతదేశంలో దేవనాగరి లిపిని సర్వ సామాన్య లిపిగా అనుసరించిన బాగుంటుంది కాని యెవరిపైనను, యే పరిస్థితిలోను యితరులపై దానిని బలవంతాన రుద్దుట జరుగదని నేడు విలేఖరులతో శ్రీ నెహ్రూ చెప్పారు.

ప్రజలే యీ విషయాన్ని బాగా యోచించి నిర్ణయించాలి. అందుకై అవసర చర్యలేవీ తీసుకోబడుటలేదని ఆయన అన్నారు. వచ్చే జాతీయ సమైక్యతా సంఘ సమావేశం సామాన్య లిపిని గూర్చి చర్చిస్తుందా అని ప్రశ్నించగా అది విద్యా విషయ సమస్యలను చర్చిస్తుందని తాను భావించుట లేదన్నారు.

మూడు రోజులపాటు జరుగనున్న యీ జాతీయ సమైక్యతా సమావేశంలో కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ పార్టీల నాయకులు, పార్లమెంటు పార్టీల నాయకులు, 70 మంది ఆహూతులు పాల్గొంటారని ప్రధాని తెలిపారు.

అత్యవసర వస్తువుల ధరలను అదుపులోనుంచాలనేదే ప్రభుత్వ విధానం ధరలను మిక్కిలి పడిపోనిచ్చుటకూడ మంచిదికాదు అన్నారు శ్రీ నెహ్రూ.

నిరాయుధీకరణ విషయాన్ని ప్రస్తావించి సంపూర్ణ నిరాయుధీకరణకు రష్యా సుముఖమేనని తాను కృశ్చేవ్‌తో మాట్లాడినపుడు తెల్లమైందని ఆయన చెప్పారు. ప్రెసిడెంట్ కెన్నడీ యీ విషయంలో కొన్ని ప్రతిపాదనలు చేయనుండుట ముఖ్యమైన విషయమన్నారు

...—

బెర్లిన్ సమస్య శాంతియుత పరిష్కారం

ఇరుపక్షాలు చర్చల కంగీకరించిన సంభవమేనట

వాషింగ్‌టన్, సెప్టెం 17

నాలుగు పశ్చిమ అగ్రరాజ్యాల విదేశీయాంగ మంత్రులు "బెర్లిన్, జర్మనీ విషయమై రష్యాతో సంప్రదింపులు జరుపుటకు యేదయినా అవకాశముందేమో కనుకొనుటకు ప్రయత్నించాలి" అని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు నిన్న ఇచట జారీచేయబడిన ఒక ప్రకటనలో వెల్లడించబడింది. నలుగురు మంత్రులు మూడు రోజుల పాటు చర్చలు జరిపిన తర్వాత ఇరుపక్షాలు పరస్పరము చర్చించుకొనుట కంగీకరించిన శాంతియుత పరిష్కారం సంభవమేనని అభిప్రాయపడినారని ఆ ప్రకటనలో వుంది.

మాకలెక్షన్ కూపన్లు మరు కొన్నట్లయితే
ఉత్తమమైన క్లీనింగ్‌తోబాటు ఆరోజే
సర్వీస్+డిస్కౌంట్
మీకు లభిస్తాయి
ఫ్యాషన్స్
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

బ్రిటిష్ హైకమీషనర్ కూడా హాజరు

రేపు ప్రారంభం కానున్న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి స్వయంగా ఉన్నత కార్యదర్శి నివేదిక

నడోలా (ఉత్తర రొడీషియా), సెప్టెం 17

కటాంగాలో యుద్ధవిరమణ, తదితర వ్యవహారాలను గురించి కటాంగా అధ్యక్షుడు మోసే షాంబే యీవేళ ప్రత్యేకంగా లియోపాల్డువిల్ నుండి యిక్కడికి వచ్చిన ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి దాగ్‌హామర్షెల్డుతో చర్చలు జరిపాడు. చర్చల్లో రొడీషియాలోని బ్రిటిష్ హైకమీషనర్ లార్డు ఆల్వోర్టు కూడా పాల్గొన్నాడు.

షాంబే కటాంగా సరిహద్దుమీదఉన్న కిపుషీ విమానస్థావరంనుండి నడోలాకు తన ఆర్థికమంత్రి కిన్వే, విదేశాంగమంత్రి కింబాలతోపాటు నేడే వచ్చాడు. తాను ఎలిజబెత్‌విల్‌లోని సమితి ప్రతినిధి ఓబ్రీన్‌ను మాత్రము కలిసేదిలేదని విలేఖరుల ప్రశ్నలకు షాంబే జవాబిచ్చాడు. అతడు ఉత్తర రొడీషియా ప్రభుత్వంతో కూడా చర్చలు జరిపాడు.

మోసే, హామర్షెల్డుల మధ్య జరిగిన యీ చర్చలు నడోలా విమానాశ్రయపు కంట్రోల్ టవర్‌లో జరిగాయి. ఈ చర్చల ఫలితాలింకా తెలియరాలేదు. మంగళవారంనాడు ప్రారంభంకానున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి హాజరై హామర్షెల్డు కాంగో సంఘటనలపై స్వయంగా నివేదించగలడని తెలుస్తున్నది. కాబట్టి నడోలాలో యిప్పుడు షాంబేతో సాగిస్తున్న చర్చల్ని రేపు ముగించుకొని హామర్‌షెల్డు న్యూయార్క్ వెళ్ళగలడనుకుంటున్నారు. సమితిలో కాంగో సమస్య చర్చకు రావడము ఖాయమని అభిజ్ఞులంటున్నారు. బెర్లిన్ సమస్య అజెండాలో లేకపోయినప్పటికీ యీ వారంలో జరుగగల గ్రోమికో-రస్క్ సమావేశంపై దృష్టి కేంద్రీకరింపబడగలదనీ, అలాగే కెన్నడీ - కృశ్చేవ్ సమావేశాన్ని కోరుతూ విజ్ఞప్తి తీర్మానం తేబడుతుందనీ తలంచబడుతున్నది. అణ్వస్త్ర పరీక్షల పునః ప్రారంభం, నిరాయుధీకరణ, వలసరాజ్య తత్వం, కమ్యూనిస్టు చైనాసభ్యత్వం మున్నగు అంశాలనుకూడా ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం చర్చించగలదు.

జోడాట్‌విల్‌లో యుద్ధ విరమణ

జోడాట్‌విల్‌లో సమితి సేనలతో యుద్ధం చేస్తున్న కటాంగా సేనలు తమ విదేశీ అధికారులకు ఎదురుతిరిగి నేడు సమితితో యుద్ధ విరమణ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించబడింది.

ఇక్కడ గత ఆరు దినాలుగా 150 బ్రిటిష్ సైనికుల పటాలం 150 మంది గల భారతీయ పటాలం కటాంగా సేనలతో పోరాడుతున్నవి. బెల్జియం ప్రభుత్వ కోరికపై అక్కడి బెల్జియన్ పౌరుల రక్షణకు యీ పటాలము జోడాట్‌విల్‌కు వెళ్ళింది.

ఈ పోరాటంలో 5 గురు భారతీయులు, 3 గురు బ్రిటిష్ సైనికులు మరణించారు.

రష్యా, అమెరికాలచే అణ్వస్త్రప్రయోగాలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 17

అమెరికా నెవాడాలో భూగర్భంలో నిన్న మరో అణ్వస్త్ర ప్రయోగాన్ని జరిపినట్లు, సోవియట్ రష్యాకూడా వాతావరణంలో ఇంకొక పరీక్ష జరిపినట్లు అణుశక్తి కమిషన్ ప్రకటించింది.

.....

మెండెర్స్ ఉరితీత

ఇస్తాంబుల్, సెప్టెం 17

టర్కీ మాజీ ప్రధాని అదనాన్ మెండెర్స్‌కు నేడు ఉరితీశారని అధికారికంగా యీ రాత్రి ప్రకటించబడింది.

జపాన్లో తుఫానుకు 166 గురి మృతి

86వేల ఇండ్లు కూలిపోయాయనీ, 2,92 మంది గాయపడ్డారనీ వార్త

టోకియో, సెప్టెం 17

నిన్న జపాన్‌కు తగిలిన తుఫానుతాకిడివల్ల 166గురుచనిపోయారని, 23 గురు అగుపించుటలేదని, 2,892 గురు గాయపడ్డారని తాజావార్తలవల్ల తెలిసింది.

ఈ తుఫానులో కూలిపోయిన ఇండ్లు 87,900 అనీ జలమయమైన ఇండ్లు 287,800 అనీకూడా వెల్లడించబడింది

తుఫానువల్ల రాకపోకలకు అంతరాయం కలిగినందున పలుప్రాంతాలతో సంబంధం తెగిపోయి సమాచారాలు అందుటలేదు. రాకపోకలకున్న అవాంతరాలు తొలగిన యీ సంఖ్య యింకా పెరుగవచ్చు. గత కొన్ని సంవత్సరాల్లో 5 పెను తుఫానులు జపాన్‌కు తగిలినవి. నిన్నటి తుఫానులో వర్షము అత్యల్పమే మరణ సంఖ్య క్రితం తుఫానులప్పటికన్నా తక్కువే అయినా విపరీతమైన నష్టం కలిగింది 1959 లో నగోయా ప్రాంతం తుఫానుకు గురిఅగా 4,287 గురు చనిపోయి యుండిరి 1934 లో 2,500 గురు చనిపోగా 8,000 మంది గాయపడ్డారట. ప్రస్తుత తుఫాను 1934 తుఫానుకన్నా బలీయమైన దేనట

బ్రిటిష్ దీవుల్లో తుఫానుకు 11 గురి బలి

లండన్, సెప్టెం 17

తుఫాన్‌వల్ల బ్రిటిష్ దీవుల్లో 11 గురు మరణించారు; పెక్కురు గాయపడ్డారు. చెట్లు యెన్ని యో నేలకూలాయి. భవనాలు భూమితో సమానమయ్యాయి. టెలిఫోన్ స్తంభాలుపడిపోయాయి. ఐర్లాండ్‌లో గంటకు 108 మైళ్ళ వేగంతో తుఫాన్ గాలి వీచింది. తుఫానుకు వేళ్ళతో పెకలి ఒక చెట్టు కారుపై పడగా అందున్న 4గురు స్త్రీలుమరణించారు. 5 గురు బ్రిటిష్ రివల్లిక్‌లోను, ఇద్దరు తూర్పు ఐర్లాండులోను మరణించారు.

—

కటాంగాలో యుద్ధ విరమణ

తక్షణమే జరుగాలని అమెరికా విజ్ఞప్తి

వాషింగ్టన్, సెప్టెం 17

కటాంగాలో తక్షణమే యుద్ధ విరమణ జరుగాలని కోరుతూ, కటాంగాను కాంగోలో సంలీనం చేయుటకు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి దాగ్ హామర్ షెల్డు చేయుచున్న ప్రయత్నాలను బలపరుస్తూ అమెరికా విదేశీయాంగశాఖ నిన్నొక ప్రకటన చేసింది. కాంగోప్రభుత్వంలో కటాంగా కూడ ముఖ్యభాగస్వామియై కాంగో దేశంలో ముఖ్య పాత్ర వహించేట్లు చేయుటకు త్వరగా చర్యలు తీసుకోవాలని ఆ ప్రకటనలో కోరబడింది కటాంగాలో జరుగుచున్న యుద్ధానికి అమెరికా విచారం వెలిబుచ్చుతూ యిరుపక్షాలవారు దాని మానాలని కోరింది.

—

ఇండియన్ మెడిసిన్ కళాశాల

మద్రాసు, సెప్టెం 17

ఐదు సంవత్సరాల డిగ్రీ కోర్సుతో మద్రాసు ప్రభుత్వం ఇండియన్ మెడిసిన్ కళాశాలను తెరవడానికి నిర్ణయించింది. దీనిలో సిద్ధ ఆయుర్వేద యూనానీ విధానాలు బోధింపబడుతవి.

వచ్చే ఎన్నికల సందర్భంగా ప్రధాని పర్యటన

మునుపటివలె విస్తృతంగా ఉండదట

న్యూఢిల్లీ, సెప్టెం 17

వచ్చేజనరల్ ఎన్నికల సందర్భంగా యింతవరకు మాదిరి విస్తృత పర్యటన జరుపు వుద్దేశంలేదని ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు. కొన్ని ప్రాంతాలను పర్యటించుట నిక్కమే. అయినా వివిధ కార్యక్రమాలవల్ల, వృద్ధాప్యంవల్ల విస్తృత పర్యటన మాత్రం సాధ్యంకాదని ఆయన చెప్పారు.

—

పశ్చిమ బెంగాల్ టీచర్లకు నూతన స్కేళ్ళ ప్రకటన

అయినా సమ్మె మాత్రం ఉపసంహరింపబడదట

కలకత్తా, సెప్టెంబర్ 17

సెప్టెంబర్ 18 నుండి సమ్మెచేయుటకు సిద్ధంగానున్న ప్రభుత్వేతర పాఠశాలల ఉపాధ్యాయులకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నూతన స్కేళ్ళను ప్రకటించింది. అయినా సమ్మెను జరుపుటకు అఖిల బెంగాల్ ఉపాధ్యాయ సంఘ కార్యాచరణ సమితి నిర్ణయించింది. సమ్మెవిలుపునకు కారణం ఒక్క స్కేళ్ళ సమస్యే కాదట. ఇంకా యెన్నో విషయాలను కోరుట జరిగిందట. సమ్మె జరిగిన 28 వేల మంది ఉపాధ్యాయులు పనిచేయు 4 వేల పాఠశాలలుమూతపడతాయి. నూతన స్కేళ్ళవల్ల ప్రభుత్వానికి అదనముగా 3 12 కోట్లు ఖర్చు అవుతుందని ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ తెలిపారు.

—

భాషా అల్పసంఖ్యాకుల సంక్షేమం

జిల్లా కలెక్టర్లకు సంపూర్ణ బాధ్యతలు

హైద్రాబాద్, సెప్టెం 17

జిల్లా కలెక్టర్లు అల్పసంఖ్యాకభాషా వర్గాల సంక్షేమానికి అన్ని విధాల బాధ్యతలు కలిగి యుండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది రాష్ట్రస్థాయిలో జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ డిప్యూటీ కార్యదర్శి ఆధీనములో యీ పనులుంటాయి. భాషా అల్పసంఖ్యాకుల కమిష్నర్ నివేదికలో సూచించిన విధంగా యీ చర్య తీసుకోబడినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

—...

రైతులకు అధునాతన శాస్త్రీయ పద్ధతులు

బోధించాలని డా॥ దేశ్‌ముఖ్ అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

వ్యవసాయదారులకు అధునాతన శాస్త్రీయ పద్ధతులను బోధించేఅవసరముందని కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్‌రావుదేశ్‌ముఖ్ యిచట వ్యవసాయ విద్య భారతీయ కౌన్సిల్ ప్లీనరీ సమావేశంలో మాట్లాడుచు అన్నారు. వ్యవసాయదారుల కుమారులకు విద్యగ పుటలో కౌన్సిల్ అమిత శ్రద్ధ వహిస్తున్నందుకు ఆయన మిక్కిలి సంతోషం వెలిబుచ్చారు.

నగరంలో సిక్కుల ఉపవాస దీక్ష

బహిరంగ సభలో హెచ్చరిక తీర్మానం: కమ్యూనిస్టు, స్వతంత్ర, రిపబ్లికన్ పక్షాల మద్దతు

హైద్రాబాద్, సెప్టెం 17

నగరంలోని 80 మంది సిక్కులు-స్త్రీలు, ఐదేండ్లవైబడిన బాలురతో సహా-నేడు ప్రతాపగిర్జీ కోఠిలో ఉదయం 8-30 నుండి 24 గంటల ఉపవాసదీక్షకు పూనుకున్నారు.

ఈ ఉపవాసదీక్షా సమితి కన్వీనర్ సర్దార్ వానక్‌సింగ్ కిస్తార్ ఈనగరంలోని సిక్కుల ఉపవాస దీక్ష మాస్టర్ తారాసింగ్ ప్రాయోపవేశంపట్ల సానుభూతితోను, సిక్కు గురుద్వారాల్లోకి పోలీసులు ప్రవేశించినందున నిరసనపూర్వకంగాను తలపెట్టబడిందని విలేఖరులకు తెలిపారు. ఉపవాస దీక్షలోఉన్న సిక్కులంతా 24 గంటల అఖండ ప్రార్థన కూడా జరుపుతున్నారు.

సాయంత్రం ప్రతాపగిర్జీకోఠిలోనే నగర సిక్కుల బహిరంగ సభ జరుపబడి యిప్పటివలె సిక్కు ప్రజల అభిమానాలకు దెబ్బ తగిలే విధంగానే పంజాబ్ ప్రభుత్వం ప్రవర్తిస్తుండేట్లయితే, పంజాబీ సూబా నిమిత్తము సాగుతున్న శాంతియుత పోరాటము వికృత పరిణామాలకు దారితీయగలదని హెచ్చరిస్తూ తీర్మానం చేయబడింది. సమావేశంలో తారాసింగ్ చిరకాలం జీవించాలని ప్రార్థన జరుపబడింది. గురుద్వారాల్లో ప్రభుత్వ పోలీసుల్ని ప్రవేశింపజేసినందుకు పంజాబు ప్రభుత్వాన్నీ, కేంద్రాన్నీ కూడా హెచ్చరిస్తూ ఒక తీర్మానం, పంజాబు సిక్కుల్ని అభినందిస్తూ మరో తీర్మానంకూడా చేయబడ్డాయి.

ఈ సాయంత్రం జరిగిన బహిరంగ సభకు సర్దార్ చమన్‌సింగ్ అధ్యక్షత వహించారు.

తీర్మానాన్ని శ్రీ ఇ. పద్మనాభన్ ప్రతిపాదించగా అహ్మద్ మొహియుద్దీన్, ఈశ్వరీబాయి (రిపబ్లికన్ పార్టీ), ఎన్. సత్యనారాయణరెడ్డి (కమ్యూ), సూర్యదేవర రాజ్యలక్ష్మి దేవి, వి. ఎల్. ప్రసాదరావు(స్వతంత్ర పార్టీ), సర్దార్ సుర్జిత్‌సింగ్, సర్దార్ మహేంద్ర సింగ్‌లు బలపరిచారు.

అకాలీల ఊరేగింపు ప్రయత్న వైఫల్యం

అంబాలా, సెప్టెం17: నిషేధాజ్ఞల్ని ఉల్లంఘించి స్థానిక మంజీసాహెబ్ గురుద్వారానుండి అకాలీలు ఊరేగింపుతీయ ప్రయత్నించగా పోలీసులు యీ ఉదయం ఆ ప్రయత్నాన్ని భగ్నపరిచారు. గురుద్వారాలపై పోలీసు దాడులకు నిరసనగా తీవ్రదలిచిన యీ ఊరేగింపునకు నేరస్తుడుగా ప్రకటింపబడిన సోహన్ సింగ్ జోష్ పరారీలోఉన్నట్లుఅరోపించబడుతున్న గోపాల్ సింగ్ కాల్సాలు నాయకత్వం వహించారు. వీరిని సాయుధ పోలీసులు గురుద్వారా లోపలికి నెట్టివేశారు. ఈ సందర్భంగా పోలీసులపై చెప్పులు, రాళ్ళు రువ్వబడ్డాయి. ఒక స్త్రీతోసహా 8 మంది అరెస్టు చేయబడ్డారు.

అకాలీలు తలపెట్టిన ఊరేగింపులో 500 మంది దాకాచేరి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలిచ్చారు.

సోహన్‌సింగ్‌జోష్ శుక్రవారము నాడు పోలీసులనుండి తప్పించుకొని తాను స్వయంగావచ్చి నేడు పోలీసు స్టేషన్‌లోలొంగిపోతానని వర్తమానం పంపిఉన్నాడట. దీనిపై నిషేధాజ్ఞల్లంఘన జరుగుతుందేమోనని పోలీసులు జాగ్రత్తలు గైకొన్నారు. నగర మంతా ప్రశాంతంగానే ఉంది.

కూనపల్లి గ్రామంలో దోపిడి

దొంగలతో సంఘర్షణలో ఒకరిమృతి, 10 మందికి గాయాలు

(మా విలేఖరి)

నిజామాబాద్, సెప్టెం 17

ఇక్కడికి సమీపానగల కూనపల్లి గ్రామంలో 18 వ తేదీ అర్ధరాత్రి ఒక దొంగల ముఠాకు గ్రామస్థులకు మధ్య జరిగిన కొట్లాటలో బుచ్చారెడ్డి అను గ్రామస్థుడు చనిపోయాడు; (గ్రామ సర్‌పంచ్ శ్రీ) రఘుపతిరెడ్డితో సహా మరో 10 మంది గాయపడ్డారు

5 గురు సభ్యులుగల ఒక దొంగల ముఠా కొండశాయన్న అను నాతని ఇంటపడి 20 తులాల బంగారం, రు. 700 నగదుతో పరారి అవుతున్న సందర్భంగా గణేశ చవితి భజననుండి వస్తున్న గ్రామస్తులు వారిని ఎదుర్కొన్నారు ఈ సంఘర్షణలో ఒక దొంగ కత్తిపోటునకు బుచ్చారెడ్డి అను వ్యక్తి మరణించాడు. గాయాలతో స్పృహతప్పి పడిపోయిన ఒక దొంగను ఎత్తుకొని ముఠా పరారైంది. ఈ ముఠా మరట్వాడానుండి వచ్చినట్లు అనుమానించబడుతున్నది.

పోలీసు దర్యాప్తు సాగుతున్నది.

16 టన్నుల మామిడి పండ్లు

పాటియాలా, సెప్టెంబరు 17.

చండీఘడ్‌కు సమీపంగాఉన్న బురెయిల్ గ్రామంలోని తోట పని వారు (వీరు ప్రభుత్వ నియమితులు) ఒక ఋతు కాలంలో 16 టన్నులకు జాస్తిగా పండ్లనిచ్చే ఒక చెట్టును గమనించారు. ఈ చెట్టు మొదలు చుట్టుకొలత 33 అడుగులు. ఇది దాదాపు 200 ఏండ్లుగా ఉన్న పంజాబులోని చాల పెద్ద మామిడి చెట్టని తెలుస్తున్నది, పంజాబులో 100, 200 ఏండ్ల మధ్య అనేకంగా మామిడి చెట్లు ఉన్నాయనీ, వీని సొంతదార్లని సాలుకు రు. 1000, 2000ల మధ్య ఆదాయాన్ని కొనితెస్తాయని తేలింది.

ఉస్మానియాలో సాంకేతిక శిక్షణా సౌకర్యాలు

యునెస్కో అధ్వర్యాన పరిశీలించుటకు నేడే నగరానికి ఇద్దరు ప్రొఫెసర్ల రాక

హైద్రాబాద్, సెప్టెం 17

ప్రొఫెసర్ జి. జె విలియమ్స్ (ఆస్ట్రేలియా), ప్రొ॥ ఏ బర్నార్డు (పారిస్) ఒకరోజు కొరకు నగరానికి రేపు వస్తున్నారు. యునెస్కో అధ్వర్యమున సాంకేతిక సహాయ మందజేయు విషయమై పరిశీలన జరుపుటకు ఈ ప్రొఫెసర్లు 14 దేశాలను దర్శిస్తున్నారు వీరి చటికి వచ్చినపుడు ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని దర్శించి అందు జియాలజీ, జియోఫిజిక్సు, మైనింగ్ ఇంజనీరింగ్ శిక్షణా సౌకర్యాలను పరిశీలిస్తారు సెప్టెంబరు 19 న వారు కొలంబోకు బయలుదేరుతారు. ఒటాగో విశ్వవిద్యాలయ టెక్నాలజీ డీన్ అయిన విలియమ్స్ "ఆస్ట్రేలియా న్యూజీలాండులో ఇత్తడి అభివృద్ధి" అను వంశంపై వై.ఎం.సి.ఏ హాలులో ప్రసంగిస్తారు.

మహోన్నత పనితనంకోసం
శక్తి
ప్రతి పారిశ్రామిక, వ్యావసాయిక అవసరాలకోసం జ్యోతి ఎలక్ట్రిక్ మోటర్ వుంది.
వివిధ రకములు లభించును. సమమైన, నిలువైన, స్క్వ్రిరెల్‌కేజ్, స్లిప్‌రింగ్, సాధారణ టెక్స్ టైల్ అవసరానికి, గట్టి మరియు బోలు షాఫ్ట్ రకములు
1000 H. P. వరకు రేటింగులు.
భారీ పరిశ్రమలు వారి స్వంత ఎలక్ట్రిక్ మోటర్ల అవసరాలకు జ్యోతినే ఎన్నుకొంటాయి.
—ఇదొక జ్యోతి ప్రత్యేకత.
Quality is our Creed
జ్యోతి కాలర్-ఎమాగ్ లిమిటెడ్
బరోడా
డిస్ట్రిబ్యూటర్స్: ఇండియన్ కమర్షియల్ కంపెనీ, ప్రయివేట్ లిమిటెడ్ 141, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్యం

కల్పించవలసిందని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షునికి వెనుకబడ్డ వర్గాల తరఫున మెమొరాండం సమర్పణ

హైదరాబాదు, సెప్టెం 16

రాష్ట్రంలోని వెనుకబడ్డ వర్గాల అఖిలసమాఖ్యకుచెందిన ఒక ఉన్నతాధికార ప్రతినిధివర్గం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున పళ్ళంరాజును యీనెల 14వ కలుసుకొని హరిజన, గిరిజన, ముస్లిం, క్రయిస్తవ వర్గాలతరఫున ఒక మెమొరాండాన్ని అందచేసింది.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీ ఎస్. నాగప్ప, రాష్ట్ర జాతీయ ముస్లిం మజ్లిస్ అధ్యక్షులు, ఆజాద్ తెలుగు వారపత్రిక సంపాదకులు డా॥ ఎం.ఏ. ఖాన్, ఆంధ్ర రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘ వ్యవస్థాపకులు శ్రీ తులా బందుల నాగేశ్వరరావు రాష్ట్ర ఆదిమవాసుల సంఘ కార్యదర్శి శ్రీది. హనుమంతరావు, ఆంధ్రా క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు రెవ రెండ్ సిహెచ్. లుక్ కలరు.

వచ్చే జనరల్ ఎన్నికలలో పోటీ చేయగోరు అల్పసంఖ్యాక వర్గాలకు వెనుకబడ్డ తరగతులకు చెందిన అభ్యర్థులకు పార్టీ టికెట్లు యివ్వటంలో వారి జనాభా సంఖ్యను దృష్టిలోకి తీసుకొని తగిన వారికి ప్రాతినిధ్యం కల్పించవలసిందని మెమొరాండంలో ప్రతినిధివర్గ సభ్యులు అభ్యర్థించారు. యీ సందర్భంలో కాంగ్రెసు అధిష్ఠానవర్గం ప్రదేశ్ కాంగ్రెసు చేసిన సూచనలలో వెనుకబడిన వర్గాలకు సీట్లలో జామాషాప్రకారం 88 శాతం ముస్లిములకు 14 శాతము, క్రయిస్తవులకు 8 శాతము కేటాయించుమన్న విషయాన్ని దానిలో ప్రస్తావించటం జరిగింది. ఈ మెమొరాండము ప్రతులను రాష్ట్రముఖ్యమంత్రి శ్రీదామోదరం సంజీవయ్యకు, ఆర్థిక, పబ్లిక్ వర్క్సుశాఖల మంత్రులు శ్రీయుతులు రామప్రహ్మానందరెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజులకు, శ్రీ ఎన్. సుబ్బారెడ్డికి వి. కె. సి. ఎలెక్షన్ కమిటీలోని మరొక సభ్యునికి యీ దాయకారవర్గ సభ్యులు అందచేశారు

డాక్టరు వి. వి. సుబ్బన్న అమెరికా ప్రయాణం

విజయవాడ, సెప్టెం 17

గుడివాడ తాలూకా కవుతరం వాస్తవ్యులు శ్రీ వడ్లమూడి రంగారావుగారి కుమారులు, "వాఙ్మయ మహాధ్యక్ష" శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య సోదరులు డాక్టరు వి. వి. సుబ్బన్న ఎం. ఎస్. సి. పి. హెచ్. డి: అమెరికాలోని జాన్‌హాప్కిన్స్ యూనివర్సిటీలో రేడియో కెమిస్ట్రీ ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్ళుతున్న పందర్భాన్ని పురస్కరించుకుని ఇటీవల ఇచ్చట దుర్గా భవనంలో అల్పాహార విందు జరిగింది.

శ్రీయుతులు డాక్టరు పిన్నమనేని వెంకటేశ్వరరావు, డాక్టరు చలసాని విశ్వేశ్వరరావు, నీలంరాజు వెంకటశేషయ్య, డాక్టరు సూరపనేని కృష్ణమూర్తి, రామినేని నరసయ్య, తటవర్తి లక్ష్మణ రావు ప్రభృతులు విందులోపాల్గొని, డాక్టరు సుబ్బన్నకు శుభాకాంక్షలు అందజేశారు. డాక్టరు సుబ్బన్నకు పై యూనివర్సిటీవారు ఈ పరిశోధనా శాలలో ఎక్కడా ఉద్యోగము చేయకుండా ఉండే షరతు మీద సంవత్సరానికి 5,500 డాలర్లు వంతున మూడు సంవత్సరాలు స్కాలర్‌షిప్పు ఇచ్చారు.

నేపాలురాజు పాక్ పర్యటన పూర్తి

రావల్పిండి, సెప్టెం 16

నేపాల్ రాజు మహేంద్ర అతనిసతీ మణి పాకిస్థాన్‌లో ఆరురోజుల పర్యటనను పూర్తిచేసుకొని నేడు నేపాల్‌కు బయలుదేరారు.

తాలూకా జగిత్యాల

డిప్టీ కలెక్టర్‌గారి అభిప్రాయము

23-2-57 తేదీ డాక్టర్ లుఖ్మాన్ నేత్ర చికిత్సా నిపుణునితో నా కంటిపరీక్ష చేయించి ఒక కంటి తోడు తీసికొని వారి ప్రఖ్యాత సలహాను రుజువుచేసుకొని వెలలో కూడా ఎలాటి మోసములేదని గ్రహించితిని వీరి పోరూం "జనతా ఆప్టిక్స్", నిజాంషాహి రోడ్ వంటి మంచి చోట. వీరి యే గ్లాసులు బహుజాగురూకమైనవి. డాక్టర్ గారు చాలాదినములనుండి నేత్రరోగం సేవచేయుచున్నారు. వీరి ప్రఖ్యాతి దిన దినము అధికమగుచున్నది. ఇందుకు వీరి అనుభవము, నైపుణ్యము మరియు కార్యదక్షతలే కారణము.

సం॥

తేది 21-6-57

హైదరాబాదు, కేరళ రంజీ ట్రోఫీ పోటీ 'డ్రా'

కెనూర్‌లో హైదరాబాదు, మైసూరు జట్లమధ్యజరిగిన రంజీట్రోఫీ క్రికెట్ పోటీ "డ్రా"గా ముగిసింది. ఆట నిర్ణయించిన ప్రకారం మూడు రోజులూ జరుగలేదు. మొదటిరోజు వాన కురియుటచే ఆపివేయవలసి వచ్చింది. రెండవరోజుఆట సాయంత్రం 4-35 గంటలకు ప్రారంభించబడింది. ఆ రోజు హైదరాబాదు ఒక్క వికెట్ నష్టానికి ఆరుపరుగులు మాత్రమే చేయగలిగింది. హైదరాబాదు ప్రముఖఆటగాడయిన శ్రీ అలీద్ అలీ మొదట్లోనే ఒక్క పరుగుకూడా చేయలేకపోవటానే అవుటు అయ్యారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు శ్రీ జయసింహా వెళ్ళారు మూడవరోజు ఆట 11-45 నిముషాలకు ప్రారంభించారు. ఆట ప్రారంభమయిన కొలది నిమిషములకే భారత ఖ్యాతిగాంచిన హైదరాబాదు ఆటగాడు శ్రీ జయసింహా అవుటు అయ్యారు. ఈ పోటీలో వీరు ఏడు పరుగులు మాత్రమే చేయగల్గారు. హైదరాబాదు జట్టులోని శ్రీ వహీద్ యార్ ఖాన్ ప్రతిభతో బ్యాటింగ్ చేయుటచే, హైదరాబాదు జట్టు ఏడు వికెట్ల నష్టానికి 107 పరుగులు చేయగల్గింది. శ్రీ వహీద్ యార్ ఖాన్ 34 పరుగులు చేశారు. మూడవరోజు ఆట 90 నిముషములకు ముగియునవగా కేరళజట్టు బ్యాటింగ్ మొదలు పెట్టి తొమ్మిది వికెట్ల నష్టానికి 88 పరుగులు చేయగల్గింది. ఈ పోటీ మొత్తం 280 నిముషాలు మాత్రమే జరిగింది. పోటీ "డ్రా" కావడంలో రెండుజట్లున్నూ రెండు, రెండు పాయింట్లు సాధించగల్గాయి. దక్షిణ మండల రంజీట్రోఫీ పోటీలలో ఇప్పటివరకూ మైసూరుజట్టు పైచేయిగానే వున్నది. ఈ సంవత్సరం పోటీలలో హైదరాబాదు జట్టు నాయకులయిన శ్రీ యం. యల్. జయసింహా తమ ప్రతిభను చూపించలేకపోయినారు. హైదరాబాదు "లీగ్" పోటీలలో అత్యంత ప్రతిభ చూపించిన శ్రీ కొమ్మిరెడ్డి వెంకటరమణమూర్తికి రాష్ట్రజట్టులో స్థానం లేకపోయింది.

హైదరాబాదు క్రికెట్ లీగ్

హైదరాబాదులో జరుగుచున్న ప్రథమ తరగతి క్రికెట్ లీగ్ పోటీలలో మారేడ్‌పల్లి జట్టు పైచేయిగా నిలబడింది. ఈ జట్టు నిరుటి విజేతలయిన హైదరాబాదు స్టేట్ బ్యాంక్ జట్టును ఓడించింది. స్టేట్ బ్యాంక్ జట్టుకు ఇది మూడవ పరాజయం. స్టేట్ బ్యాంక్ జట్టు 101 పరుగులు చేయగా, మారేడ్‌పల్లి జట్టు ఏడు వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది.

ఉస్మానియా ఫుట్-బాల్ జట్టు

అన్నామలై విశ్వవిద్యాలయం వారు నిర్వహించబోవు అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయముల ఫుట్-బాల్ పోటీలలో పాల్గొననున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టుకు ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాలకు చెందిన శ్రీ గులాం మహమ్మద్ హుస్సేన్‌ఖాన్ నాయకత్వం వహించనున్నారు ఈ జట్టులో శ్రీయుతులు ఏ. మొహిద్దీన్, యం మహమ్మద్ ఇస్మాయిల్ అన్సారీ, బలరాం అరిఫ్ బక్రీ (సాయంకళాశాల). యల్. హుస్సేన్, వి. యం. శాంతరాజ్ సలీం, అజామత్ (నిజాం కళాశాల) యం. మోహన్ రెడ్డి, యస్. దావూద్ హుస్సేన్, నిస్సార్, ఖలీముద్దీన్ (ఉస్మానియా కళాశాల), సయ్యద్ ఖుర్షీద్ అలీ (సికింద్రాబాద్ కళాశాల) మరియూ జసిత్ (అన్వర్లూమ్ కళాశాల) ఎన్నికయినారు ఈ జట్టు యీనెల 26వ తేదీన కేరళ, ఉత్కల్ విశ్వవిద్యాలయాల విజేతలతో ఆడనున్నది

బ్యాడ్మింటన్ పోటీలలో నిజాం కళాశాల విజయం

ఉస్మానియా కళాశాల ఆవరణలో జరిగిన విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల బ్యాడ్మింటన్ (షటిల్) అంతిమ పోటీలో నిజాం కళాశాల జట్టు ఉస్మానియా కళాశాల జట్టును 5-0 మ్యాచిలతో ఓడించడం జరిగింది. శ్రీరపూర్, శ్రీ, హమీద్‌ను 15-2; 15-1 గేములతోనూ శ్రీకృష్ణకాంత్, శ్రీ వెంకటచలమ్‌ను 15-1; 15-7 గేములతోనూ ఓడించారు డబుల్స్‌లో శ్రీయుతులు సమద్, శ్రీపురూర్‌లు, శ్రీయుతులు వెంకటాచలం, శ్రీనివాసరెడ్డిలను 15-1; 15-5 గేములతో ఓడించారు.

విద్యార్థినుల పోటీలలో ఉస్మానియా కళాశాలజట్టు గెలుపొందగా, ఉస్మానియా వైద్యకళాశాల జట్టు ద్వితీయ స్థానం ఆక్రమించింది.

భారత్, అమెరికా డేవిస్ కప్ పోటీ

భారత్, అమెరికా దేశాల మధ్య డేవిస్ కప్ పోటీ ఢిల్లీలో యీనెల 30 వ తేదీన రోమనార క్లబ్‌టెన్నిస్ ఆటస్థలంలో జరుగును. ఈ నిర్ణయం ఆస్ట్రేలియా టెన్నిస్ అసోసియేషన్ వారు "డ్రా" వేసి తెలియ చేయడం జరిగింది. ఈ పోటీలు జరుగబోవు టెన్నిస్ ఆటస్థలాలను తిలకించుటకై మద్రాసునుండి శ్రీరామనాథకృష్ణన్ వెళ్ళునున్నారు. భారత జట్టులో టెన్నిస్ ఆటలో అనుభవమును సంపాదించిన శ్రీ నరేష్‌కుమార్‌ను చేర్చడం ఎంతైనా అభినందించవలసిన విషయం భారత జట్టులో శ్రీయుతులు రామనాథ కృష్ణన్, నరేష్ కుమార్, ప్రేమ్‌జిత్‌లాల్ మరియూ జె ముఖర్జీ వుంటారు.

డి. సి. యం. ఫుట్-బాల్ పోటీలలో హైదరాబాదు జట్టు

ఈనెల 27వ తేదీనుండి ఢిల్లీ కార్పొరేషన్ స్టేడియంలో జరుగనున్న ఢిల్లీ క్లాత్ మిల్స్ ఫుట్-బాల్ పోటీలలో భారతదేశంనలుమూలలనుండి మొత్తం 26 జట్లు పోటీ చేస్తున్నది. అందు హైదరాబాదు నుండి సిటీ కాలేజి పాత విద్యార్థి సంఘ ఫుట్-బాల్ జట్టు కూడా పోటీచేస్తున్నది.

బాస్కెట్-బాల్ లీగ్ పోటీలలో ఉస్మానియా జట్టు

హైదరాబాదులో యీరోజునుండి ప్రారంభమగు సీనియర్ లీగ్ బాస్కెట్-బాల్ పోటీలలో హైదరాబాదు కళాశాలల కంబైండ్ జట్టు పాల్గొంటున్నది. ఈ జట్టులో పాల్గొనుటకుగాను శ్రీయుతులు వెంకటేశ్వరరెడ్డి, చంద్రమోహన్, వెంకటేశ్వరరావు (ఉస్మానియా కళాశాల), వామన్, కుమార్, నారాయణదాస్ (నిజాం కళాశాల), వసంత్‌కుమార్ (అన్వర్లూమ్ కళాశాల), గోపాలకృష్ణ (నిజాం కళాశాల), జి. యస్. అప్పారావు (వివేకవర్ధని కళాశాల), నరసింగ్ (ఉస్మానియా వైద్యకళాశాల) మరియూ సురేందర్ రెడ్డి (న్యాయ కళాశాల) లను ఎన్నిక చేశారు.

ప్రపంచ అత్యద్భుత క్రికెట్ పోటీ

ఆస్ట్రేలియాలో మెల్బోర్న్ క్రికెట్ క్లబ్ వారిచే జనవరి 62వ ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు మరియూ ప్రపంచ అగ్రశ్రేణి ఆటగాళ్ళమధ్య క్రికెట్ పోటీని నిర్వహించుటకుగాను ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఆమోదించింది. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ప్రపంచ ఖ్యాతిపొందిన జట్టు. ఇటువంటిపోటీ జరుపడం ఇదే ప్రథమ పర్యాయం కావచ్చును?

[ఏకా]

వచ్చేనెల ఆఖరు వారంలో రాష్ట్ర కోఆపరేటివ్ సెమినార్ యేర్పాటు

హైదరాబాద్, సెప్టెం 17

వచ్చేనెల ఆఖరువారంలో ఇక్కడ జరిగే ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెమినార్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రారంభోత్సవం చేస్తారు. మొదటిరోజు జరిగే సెమినార్ కార్యక్రమానికి రాష్ట్ర సహకార, దేవాదాయశాఖల మంత్రి శ్రీ అల్లూరి చక్రధరరావు అధ్యక్షత వహిస్తారు ఆఖరిరోజున నిర్వహించబడే కార్యక్రమానికి రాష్ట్ర లఘు పరిశ్రమల ఎక్సైజు శాఖల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహిస్తారు.

శ్రీ మేడిసెట్టి వెంకయ్య జన్మదిన సభ

వైశ్య హాస్టల్‌లో శాసన మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షతన ప్రముఖ రాజకీయ సాంఘిక కార్యకర్త శ్రీ మేడిసెట్టి వెంకయ్య 67 వ జన్మదినోత్సవ సభ జరిగింది. 1888 స్వాతంత్ర్యపోరాటంలో శ్రీ వెంకయ్య పాల్గొన్నారు శ్రీయుతులు రామకృష్ణాధూత్, బి. గంగారాం, కె. సి. గుప్త భోజరెడ్డి, కొత్తూరి సీతయ్యగుప్త తదితరులు ప్రసంగించారు.

పుస్తకాలు చదివేవారి అలవాట్లు, పద్ధతులు

దక్షిణ భారత దేశంలో పుస్తకాలు చదవగోరే వారు అవలంబించే అతిసాధారణ పద్ధతి నేస్తులు వద్దనుచ్చుకొని చదవడం. పుస్తకాల పొంతదార్లలో నూటికి తొంభైమంది అలాయిస్తారు. కాని వీరిలో సగంమందికే వారిచ్చిన పుస్తకాలుతిరిగి వస్తాయి.

తరచుగా పుస్తకాలను బహుమానాల రూపంగా దక్షిణాదిన యివ్వరు. కాని చాలామంది పుస్తకాలను బహుమతుల రూపంగా పుచ్చుకోడానికిష్టపడతారు. ఉపాధ్యాయులకు పాఠ్యగ్రంథాలుతప్ప యితర పుస్తకాల అవసరంలేదు. మగవారికన్న ఎక్కువమంది ఆడవారే ఆంగ్ల భాషలోను, తమిళంలోను పుస్తకాలుచదువుతారు. మగవారికన్న ఆడవారే ఎక్కువగా తమ పిల్లలకు పుస్తకాలు కొంటారు.

ఇరవైఐదేళ్ళపై బడ్డతర్వాత దక్షిణాది వారిలో నవలా సాహిత్యంచదవడం తగ్గిపోతోంది. ఆంగ్ల తమిళ భాషలు మినహాయిస్తే యితర భాషల్లోని ఆడవాళ్ళకన్న మగవాళ్ళెక్కువగా చదువుతారు. ముఖ్యంగా తెలుగు వారిలో ఆడవాళ్ళు సాలుకు కేవలం సగటున 20 పుస్తకాలు మాత్రమే చదువుతారు. ఈ భాషకు చెందిన మగవారికీ ఆడవారికీ ఎక్కువతేడా కనిపిస్తుంది దక్షిణ భారత భాషా పుస్తక సంస్థవారు దక్షిణ భారత దేశీయుల గ్రంథ పఠనం గ్రంథాలను కొనడం మొదలైనఅలవాట్లను గురించి పరిశోధన చేశారు. వీనిని భారత జనాభా పరిశోధనా సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ పరిశీలిస్తూయిలా అన్నారు.

ఈ పరిశోధనలో ముఖ్యోద్దేశం దక్షిణ భారత దేశంలోని వివిధభాషల వారిలో అనగా ఆంగ్ల, తమిళ, మలయాళ, తెలుగుకన్నడ భాషలవారిలో ముఖ్యమైనతేడాలేమిటోకనుక్కోవాలనేది.

శ్రీ చంద్రశేఖర్‌గారు తయారు చేసిన నివేదిక ప్రకారం వయస్సు మళ్ళుతున్న కొద్దీ చదివే పుస్తకాల సంఖ్య, వారి పరిమాణం కూడా తగ్గుతున్నవి. అయినప్పటికి పెద్దవాళ్ళల్లో కూడా విపరీతంగా చదివేవారు లేకపోలేదు వీరు యువకుల కన్న ఎక్కువ చదవడం కూడా కద్దు 10-20 సంవత్సరాల మధ్య నున్నవారు యితరుల కన్న ఎక్కువ చదువుతారు. మలయాళీయులు యితరులకన్న మొత్తంమీద జాస్తిగా చదువుతున్నప్పటికీ 10-20 సంవత్సరాలకన్న మధ్యవారు వీరిలోకి ఎక్కువమంది చదవరు 10-20 సంవత్సరాల మధ్యవారు యితర భాషల వారిలో ఎక్కువగా చదువుతారు, మరొక విశేషమేమిటంటే పిల్లలు ఎక్కువ పుట్టేకొద్దీతల్లిదండ్రుల్లో ఒకరు పుస్తకాలు చదవడం తగ్గిపోతుంది కాని నలుగురు పిల్లలు పుట్టింతర్వాత వీరి అలవాట్లు స్థిరపడి పోతాయి.

పాఠ్య గ్రంథాల్ని చదవడానికే వారికాలం అంతా సరిపోతున్నదని ఉపాధ్యాయులు మొర పెట్టుకొంటుంటే విద్యార్థులు వీరికన్నాయింకా ఒత్తిడితో యీ మాట అంటున్నారు.

ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, తక్కువ రాబడివర్గం (అంటే రు. 1000ల వరకు లో యితరవర్గాల వారికన్న ఎక్కువ పుస్తకాలు చదువుతారు. మధ్యతరగతి (రు. 101 నుంచి రు 200 ల వరకు) వారికన్న అధికరాబడి వర్గం వారు (రు. 6,000 లకు అంతకుపైన) ఎక్కువ పుస్తకాలు చదువుతారు.

పుస్తకాలు కొనడం, ఉమ్మడి గ్రంథాలయాల నుండి అరువుకు తెచ్చుకొనడం వంటి అలవాట్లు విరివిగా ఉన్నాయి మళయాళం చదివే వారికి గ్రంథాలయం చాల ముఖ్యస్థానం, తెలుగు వారిలో ఒక సాధారణ పఠకుడు చాలపుస్తకాలు కొంటాడు

అందరిలో తక్కువ చదివే వారు కన్నడీయులు అందరికన్నా జాస్తిగా చదివేవారు తెలుగు వారు అందరికన్నాఎక్కువగాకన్నడీయులు పుస్తక విక్రయ శాలలకు పోతారు. తమిళులలో సగభాగం పుస్తక విక్రయ శాలకు పోతారు, వారిలోచాల కొద్ది మంది పుస్తకాకు సొంతదారులుగా ఉంటారు

విద్యావంతులైన దక్షిణ భారతీయుల్లో 80 శాతం కనీసం నెలకొకసారియైనా గ్రంథాలయానికి వెడతారు. మళయాళం వారిలో యీ అలవాటుజాస్తి వారిలో బహుశాప్రతి యొక్కడు గ్రంథాలయానికి వెడతాడు మలయాళం, తమిళ భాషల వారు ఎక్కువ గ్రంథాలయాలకు వెడుతుంటే, కన్నడ, తెలుగు భాషలవారు పుస్తక విక్రయ శాలలకు వెడతారు

ఒక పుస్తకాన్ని కోరడంలో ఆంగ్ల భాష చదివేవారికి పుస్తకం పేరూ, మలయాళం, కన్నడ; తెలుగు భాషల వారికి పుస్తకంలోని విషయం, తమిళులకు గ్రంథకర్త ముఖ్యస్థానం వహిస్తున్నాయి.

వీరిలో నూటికి 30మందికి ఆధాయ వ్యయపట్టికలో పుస్తకాలకు స్థానం ఉన్నది. కొంతమంది నెలకు రు. 5 లు దీనికి వినియోగిస్తారు. చాలమంది నెలకు రెండు రూపాయలు ఖర్చుపెడతారు.

ఆంగ్ల గ్రంథాలు పఠించే వారిలో సక్రమంగా ఆదాయవ్యయపట్టిక లేకపోయినా ఎక్కువ మొత్తాన్ని పుస్తకాలు కొనేందుకు ఆట్టే పెడతారు ఈ అలవాటు మలయాళం తెలుగు, కన్నడ భాషలవారిలో, తక్కువ మొత్తాన్ని అట్టి పెడుతున్నాజాస్తిగా ఉంది. ఆంగ్ల గ్రంథాలను చదివే వారికన్న తమిళ గ్రంథాలు చదివే వారు మామూలు ఆదాయవ్యయపట్టిక ఉండేవారు జాస్తిఉన్నారు కాని యితర భాషల వారికన్నతమిళభాష వారిలో యీ అలవాటు కలవారు తక్కువ.

మగవారిలో సగభాగం నవలా సాహిత్యాన్నే చదువకోరుతారు ఆడవారిలో చాలమంది కూడా నవలా సాహిత్యాన్నే చదువుతారు తెలుగు, కన్నడ భాషలవారు నవలా సాహిత్యాన్నెక్కువగా అభిమానపాత్రమైనదిగా చూస్తున్నారు. ఆంగ్ల,మలయాళ భాషలు పఠించే వారిలో అలాంటి ప్రత్యేకమైన అభిరుచి కనిపించదు విద్యార్థులే సాహిత్యాన్ని చదువేదికిష్టపడతారు కాని ఉపాధ్యాయులు యిష్ట పడరు

జీవిత చరిత్రలు, స్వీయ చరిత్రలు యాత్రలగూర్చి వ్రాసిన పుస్తకాలు ఆడవారూ, మగవారు కూడా చదివేందుకు యిష్టపడతారు మగవారు సాహస విషయాలు వర్ణించే సాహిత్యం, రాజకీయాలు, చరిత్ర, వ్యక్తి పురోభివృద్ధి యిలాంటి విషయాలు చదవడానికిష్టపడతారు ఆడవాళ్ళు సంగీతం, నృత్యం-వీటిమీద వ్రాసిన పుస్తకాలు చదవాలని ఉబలాట పడతారు. ఆడవారికి మగవారికి కూడా మతవిషయాల్లో ప్రత్యేకమైన అభిరుచి ఉంది. (సఫెన్)

.....

కొషాయిగూడలో మహిళల శిక్షణ శిబిరం

మెద్చల్ సెప్టెం 17

మెద్చల్ పంచాయతీ సమితి జిల్లాలోని యాప్రాల్, కందిగూడ, బడ్లగూడ, అమ్ముగూడ, కొషాయిగూడ గ్రామాలకు చెందిన నలభై ముగ్గురు గృహిణులు, స్త్రీల కొరకు ప్రత్యేకముగా నిర్వహించిన శిక్షణ శిబిరంలో శిశుపోషణ, పెరటితోటల పెంపకము, కోళ్ళ పెంపకము, గృహ నిర్వహణ మొదలయిన విషయాలలో మూడు రోజుల పాటు శిక్షణ పొందారు

ఈ శిక్షణ తరగతులను యీ నెల 15వ తేదీన కొషాయిగూడలో మహిళా సంక్షేమ శాఖకు చెందిన అధికారి ఒకరు ప్రారంభించారు ఒకటి లేక రెండు దిన్న తరహా కుటీర పరిశ్రమను అభివృద్ధి పరచవలసిందిగా ఆయన శిక్షితులకు విజ్ఞప్తి చేశారు.

మెద్చల్ జిల్లా పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ యన్ వెంకట్రామారెడ్డి యీ సందర్భములో మాట్లాడుతూ సమితి నుండి ఆర్థిక సాంకేతిక సహాయము అభించగలదని వారికి హామీ ఇచ్చారు.

.....

రాష్ట్ర సివిల్ సర్వీసు ఉద్యోగుల యూనియన్ నూతన కార్యవర్గం

హైదరాబాదు, సెప్టెం 17

శ్రీ ఎన్. సుబ్బారావు అధ్యక్షతన రాష్ట్ర సివిల్ సర్వీసు ఉద్యోగుల (నిర్వాహక శాఖ) యూనియన్ సభ్యులు దిన్న సాయంత్రము సమావేశమై సంస్థ నూతన అధ్యక్షపదవికి శ్రీ ఎన్. రాఘవన్‌ను ఎన్నుకొన్నారు. సమావేశానికి 31 మంది డిప్యూటీ కలెక్టర్లు హాజరయినారు ఈ క్రింది వారు సంస్థ కార్యవర్గానికి ఎన్నికయినారు ఉపాధ్యక్షుడు డా॥ రహీముద్దీన్‌కమాల్, కార్యదర్శి శ్రీ వై. ఆనందమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీ టి. సుబ్బనరసయ్య, సభ్యులు- శ్రీయుతులు యం. వి. సుబ్రహ్మణ్యం, ఎన్. సుబ్బయ్య, కె నరసింహారావు, పి రాజగోపాలరావు, యం. సత్యనారాయణ, కె. వి కృష్ణారావు, కె వెంకటేశ్వరరావు.

...

భవనంకూలి ముగ్గురి మృతి

ఇందోర్, సెప్టెం 17

మెన్న 24 గంటలనుండి అధికముగా వర్షంపడుచున్నందున ఇక్కడ ఒకఇల్లు కూలి దానిక్రింద ముగ్గురు ఇరుక్కొని చనిపోయారు. ఈ వర్షం వలన నగరములో పలుచోట్ల చాలా గృహాలు కూలాయి.

బౌరంపేటలోరూపాయి పొదుపు ఉద్యమం

హైదరాబాదు, సెప్టెం 17

హైదరాబాదుజిల్లా మేడ్చల్ పంచాయతీ సమితి బ్లాకులోని బౌరంపేట గ్రామంలో ఒక రూపాయి విలువగల పొదుపు చీట్లను విక్రయించే ఉద్యమాన్ని ప్రారంభించారు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, శాసన సభ్యుడు డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఉద్యమానికి ప్రారంభోత్సవం జరపగా జిల్లా కలెక్టరు ఉత్సవానికి అధ్యక్షత వహించారు. గ్రామస్థులందరూ అంటే 80 కుటుంబాలవారు ఒక రూపాయి విలువగల జాతీయపొదుపుచీట్లు కొనుక్కున్నారు మరో అయిదు నెలల వరకు అదేప్రకారం పొదుపు చీట్లు కొనడానికి కూడా వారు అంగీకారం తెలిపారు.

ఈఊరికి దగ్గరలోనున్న సూరారం, కుతుబుల్లాపూర్ గ్రామప్రజలు కూడా ఒక రూపాయి జాతీయ పొదుపు చీట్లనూ, బహుమతి పత్రాలను కొనుక్కున్నారు.

మేడ్చల్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకట్రామారెడ్డి యీఉద్యమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ పంచాయతీ సమితి సర్పంచ్‌కూ, ఉద్యోగ సిబ్బందికి రెండు బహుమతి పత్రాలు బహూకరించారు.

ఉద్యమ ప్రారంభోత్సవానికి పూర్వం జిల్లాకలెక్టరు బౌరంపేటపాఠశాలలో ఆరవ తరగతిని ప్రారంభించారు.

ఒకరూపాయి పొదుపుఉద్యమాన్ని తరువాత కుతుబుల్లాపూర్‌లోకూడా ప్రారంభించారు ఆగ్రామంలో 230 కుటుంబాలవారు రు. 310 ల మేరకు ఒకరూపాయి చీట్లు, బహుమతి పత్రాలు కొన్నారు. ఈ గ్రామాన్ని పొదుపు గ్రామంగా ప్రకటించారు.

కిసాన్ క్లబ్

మేడ్చల్ జిల్లాలో 1961 ఆగస్టు 11వ తేదీన కిసాన్ క్లబ్ సహాయంతో గ్రామస్థులు శ్రమదానంద్వారా "చిన్న బందరు కుట"కుగడ్డులపూడ్చారు చిన్న మొత్తాలపొదుపునకు రు 60లువసూలు చేశారు. 1961 ఆగస్టు 28వ తేదీనుండి మొక్కల సంరక్షణ ఉద్యమాన్ని ప్రారంభించారు కిసాన్‌క్లబ్‌వారు ఈ ఉద్యమాన్ని 200 యెకరాల మేరలో వరిపైరుకు విస్తరింప జేయాలని ఉద్దేశించారు. రు. 200 ల విలువగల వ్యవసాయ పరికరాలను యీ క్లబ్‌వారు ఖరీదుచేశారు

మండల సమావేశం

మేడ్చల్ జిల్లా ముఖ్య కార్యస్థానంలో పంచాయతీ సమితి అధ్యక్షుల అధ్యక్షతన గ్రామ పంచాయతీల మండల సమావేశం జరిగింది బిడిఓ విస్తరణాధికారులు. మేడ్చల్ గ్రామసేవకుడు యీసమావేశంలో పాల్గొన్నారు. పంచాయతీ రాజ్యం, సమాజాభివృద్ధి కార్యక్రమాలను గురించి సమావేశంలో చర్చలు జరిపారు.

పంచాయతీ సమితి సర్వసభ్యసమావేశం సెప్టెంబరు 8వ తేదీన జరిగింది సమావేశంలో స్థాయీ సంఘాలలో యేర్పడిన ఖాళీలకు సభ్యులను ఎన్నుకున్నారు. మహిళలు, బాలల సంక్షేమార్థం అరవస్థాయీ సంఘాన్ని యేర్పాటు చేశారు. జిల్లా వైద్యశాఖాధికారి, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు, ప్రాంతీయ పంచాయతీ అధికారి సమావేశంలో పాల్గొన్నారు.

అమెరికా విదేశీ సహాయబిల్లు

సెనేట్‌చే ఆమోదింపబడిన

వైనం

వాషింగ్టన్, సెప్టెం 17

ప్రెసిడెంట్ కెన్నడీకోరిన 4 96 600 000 డాలర్ల విదేశీసహాయ బిల్లునకు అమెరికా సెనేట్ మన్నన ఆమోదము తెలిపింది. ప్రజాప్రతినిధులసభ కెన్నడి విదేశీసహాయ పథకాన్ని 596 నుండి 583 మిలియన్ డాలర్లకు తగ్గించింది. రెండు సభలకు ఆమోదయోగ్యంగా తయారు చేయుటకు ఈబిల్లు సంయుక్త కమిటీకి అందజేయబడుతుంది.

అమెరికా శాంతి సేనను స్థాపించుటకు 40 మిలియన్ డాలర్లు, అంతర్ అమెరికా అభివృద్ధి బ్యాంకుకు 110 మిలియన్ డాలర్లు అంతర్జాతీ అభివృద్ధి సంఘానికి 82 మిలియన్ డాలర్లు విదేశీ సహాయ బిల్లులో చేయబడిన కేటాయింపులే.

ఇండోనీషియా పర్యటనకై కెన్నడీకి ఆహ్వానం

వాషింగ్టన్, సెప్టెం 17

అమెరికా అధ్యక్షుడు కెన్నడి ఇండోనీషియా పర్యటనకై ప్రెసిడెంట్ సుకర్నో అందజేసిన ఆహ్వానాన్ని అంగీకరించినట్లు ఇండోనీషియా రాయబార వర్గాల నుండి తెలిసింది.

తటస్థ రాజ్యాల ప్రతినిధిగా కెన్నడీతో చర్చలకు వచ్చిన ప్రెసిడెంట్ సుకర్నో తన చర్చల సందర్భంగా కెన్నడికి యీ ఆహ్వానం అందజేశాడు.

క్రమశిక్షణ నిబంధనావళి అమలు

కేంద్ర సంస్థ సిఫార్సులు

న్యూఢిల్లీ, సెప్టెం 17

పారిశ్రామిక వివాదాలన్నింటిని న్యాయస్థానాల వెలుపల పరిష్కరించుకుని వ్యాజ్యాలనిచాలని తగ్గించడానికి కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ నెలకొల్పిన అఖిలభారత యజమానుల సంఘానికి యజమానుల సంస్థలూ, కార్మిక సంస్థలూ పూర్తిగా సహకరించాలని కేంద్ర అమలు సమీక్షా సంఘము న్యూఢిల్లీలోసమావేశమైవిజ్ఞప్తిచేసింది

కేంద్ర సంస్థలు ఇప్పటికంటె ఎక్కువ ఆసక్తిని కన్పరిచి, వివాదాలను న్యాయస్థానాల వెలుపల పరిష్కరించడానికి తమ కృషిని వినియోగిస్తే యిప్పటికంటె హెచ్చు విజయాలను సాధించగలిగే వాటిని అసంఘము అభిప్రాయపడింది అరిష్కృతంగా వున్న కేసులను సమీక్షించి వాటి పరిష్కారములో సహకరించడానికి కేంద్ర సంస్థ అంగీకరించింది

కే

సంఘం - మన దృక్పథం

రచన: శ్రీమతి రమాదేవి

వ్యక్తి సంఘం చేతిలో కీలు బొమ్మా లేక సంఘం వ్యక్తి యిష్టానుసారం నడుస్తుందా? ఎవరికి ఎక్కువ అధికారం వుంది? వ్యక్తి, సంఘం ఒకటేనా? లేక వొకరినుంచి వొకరు వేరా? ఏది ముందు పుట్టింది? వ్యక్తా? సంఘమా? అంటూ ఆలోచిస్తూపోతే ఎడతెగని సందేహాలు ఎన్నో పుట్టుకు వస్తాయి. "పోనీ యీ విషయాలు ఆలోచించడం మానేసి తెరిపిగావుండ గూడదా?" అంటే అలా ఆలోచించకుండా వుండలేం గదా గొడవ! మనం ఎలా పుట్టాం, నేను అంటే ఏమిటి ఈ చావు పుట్టుక లేమిటి, యీ రెంటిని జయించగలమా, జయించ గలిగితే ఎలా జయించాలి. మార్గం ఏమిటి? అసలు ఈ సృష్టి ఏమిటి యిలా ఎన్నో సందేహాలు ఒక్కప్పుడుకాకపోతే ఒక్కప్పుడయినా ప్రతి వ్యక్తికీకలుగకమానవు. అయితే ఈ సందేహాలకు సమాధానం ఎక్కడ దొరుకుతుంది? ఎవరిస్తారు అంటే, ఎవరిస్తారూ? వ్యక్తి తనకు తానే సమాధానం ఇచ్చుకోవాలి... అయితే "ఏ సాధనంలో వ్యక్తి తన సందేహాలకు తాను సమాధానం చెప్పుకోవాలి" అంటే ఒక్కమాటలో "సంఘం" అని చెప్పక తప్పదు.

అయితే మళ్ళీ సందేహాలు మొదలు. సంఘం అంటే ఏమిటి? ఎలా మొదలయింది? ఎప్పుడు మొదలయింది అని: మనిషి భూమి మీద పుట్టకముందు నుంచి మొదలయిందనే చెప్పాలి. సృష్టిలో మొదటి జీవి మనిషి కాదు. అని వెతుక్కునే వాడు. అలా నలుగురూ కలిసి వేటాడేవారు. 'సంఘం' 'ఐకమత్యం' అనే మాటలు తెలియక పోయినా, ఆదిమానవుడిలో సాంఘిక భావన మొదలయింది. అలా వాళ్ళు కలసి సంపాదించి తెచ్చుకున్న ఆహారాన్ని, అందరూ పంచుకునే వారు. ఆడవాళ్ళు, పిల్లలు కూడా పురుషులు వేటాడి తెచ్చిన దానినే తినేవారు. అప్పటికి, "పెళ్ళి" అంటే తెలియదు. లైంగికమైన కోర్కెలను తీర్చుకోవడానికి వ్యక్తిగత నియమాలు లేవు స్త్రీలందరూఅందరిపురుషులసొత్తు పిల్లలు ఆ సంఘం సొత్తు వారిని పోషించాల్సిన బాధ్యత అందరికీ వుంటుంది. ఇలా మానవ సంఘం ఏర్పడింది ఆదిలో,

తరువాత, తరువాత మనిషి సాధు జంతువులైన ఆవుల్ని. మేకల్ని, గొర్రెల్ని, అలాంటి వాటిని మచ్చిక చేసుకొని, పెంచడం మొదలుపెట్టాడు. యికవాటిని మేపడానికి ఎక్కడపచ్చిక వుంటే అక్కడికి వలస పోతూ వుండే వారు,

తరువాత కొన్నాళ్ళకు పెద్ద విప్లవం వచ్చింది అనుకోకుండానే ఆ విప్లవం ఎలా వచ్చింది ఎవరు తీసుకువచ్చారు అంటే స్త్రీ తీసుకు వచ్చింది. పురుషుడు ఆహారాన్వేషనలో వేటకు బయటకుపోతే, పిల్లల్ని కనిపెట్టుకొని యింట్లోనే వుండిపోయేది స్త్రీ బయటకు పోయినప్పుడు ఆ వేటలో మునిగిపోయి కొన్నిరోజులవరకు ఇంటికిరానప్పుడు స్త్రీలు కనపడినపండ్లు ఏరుకొని. పెట్టుకాయల్ని తెంపుకొని నేలలోని దుంపల్ని తవ్వుకొనితిని బ్రతికే వారు- వాళ్ళుతిన్న కాయలలోని గింజలు భూమిమీదపడి మొలకలెత్తడం "స్త్రీ" గమనించింది- అలావిత్తు విత్తులోనుంచి చెట్టుపుట్టడమనే దాన్ని స్త్రీ కనుగొంది దానిలో పరి మొదలయినవి నాటుకోవడం, అవి పంటకు వచ్చాక కోసుకోవడం-(వ్యవసాయం క్రీ.పూ8000ఏళ్ళకుపూర్వం మొదలయి వుంటుందని శాస్త్రజ్ఞుల అంచనా,) మొదలయింది, ఈ వ్యవసాయం ఎప్పుడయితే మొదలయిందో మానవునిజీవితంలో పెద్దమార్పువచ్చింది, ఒకస్థావరం నిలకడ, లేకుండా తిరిగే. మానవుడు, తనునాటిన పంట, పండికోతకు వచ్చేవరకు అక్కడే స్థిరంగా వుండవలసిన అవసరం ఏర్పడింది. తీరా అదిపండాక దానిని ఏరోజు కారోజే అన్నపద్ధతి కాకుండ, ఆ పంటని, భవిష్యత్తు కోసం దాచుకోవలసి వచ్చింది. దాంతో వాటిని దాచుకోవడానికీ, తాము నివసించడానికీ యిల్లులాంటిది ఏర్పరుచుకోవలసి వచ్చింది అంతేకాదు. వ్యవసాయంతోపాటుపిల్లల ఆవశ్యకత హెచ్చింది. వేటాడుకొని ఏరోజుకారోజు పొట్టగడుపుకునే రోజుల్లో పిల్లలు భారదరబందీగా కనబడే వారు. అలాంటిది, వ్యవసాయ పనులకు ఎక్కువమంది మనుష్యుల అవసరం కలిగింది దాంతో ప్రతిమనిషికి భార్య, యిల్లు, పిల్లలు పుండడం అవశ్యకతమయింది. ముందుచూపుమొదలఇంది అలా కుటుంబం మొదలయింది మొదట్లో కుటుంబం మెదలయిన తరువాత పురుషుని ఆధిక్యత ఎక్కువయింది. అంతకుపూర్వం పిల్లల విషయంలో కన్నతల్లికే విధిక్యత వుండేది. తండ్రి గుర్తించ బడేవాడు కాదు. ఆతల్లి, తల్లితరపువారే పిల్లల రక్షణ భారం వహించవలసి వచ్చేది. వారి పేరుతోనే పిల్లలు పిలువబడేవారు. ఆ వ్యవస్థలో పురుషునికి పిల్లలపైన స్త్రీ పైనవ్యక్తిగతమైన హక్కులుగాని, బాధ్యతలు గానిలేవు సామూహికమైన బాధ్యత హక్కుమాత్రమే వుండేది. ఏది ఏమయినా ఆసంఘ వ్యవస్థలో స్త్రీదిపైచేయిగా వుండేది. స్త్రీకి మన్నన ఎక్కువగా వుండేది. ప్రపంచంలోఅన్నిదేశాల్లోనూ ఎప్పుడో చిన్నప్పుడు ఈవ్యవస్థ లేకపోలేదు. ముఖ్యంగా "ఈ జిప్టు"లో "స్త్రీ" అనుభవించినఆధిక్యత చెప్పుకో దగ్గది. యుద్ధం దగ్గరనుంచి, ఇంటి విషయాలవరకూ స్త్రీ యే నిర్వాధికారిణి. పురుషుడు స్త్రీ ఎలాచెబితేఅలా, ఆవిడకను సన్నలలోనడుచుకునేవాడు మనదేశంలో యిప్పటికీ మలబారు ప్రాంతంలో వారసత్వంస్త్రీ పరంగానే రావడం గుర్తించదగ్గ విషయం.

ఎప్పుడయితే ఒక కుటుంబంగా భార్య పిల్లలతో పురుషుడు కాలం గడపడం నేర్చుకున్నాడో, అప్పటి నుంచీ పురుషుని ఆధిక్యత హెచ్చయింది. "మనువు" కూడ అన్న దేమిటంటే, స్త్రీ కొడుకు, బానిస సంపాదించినదంతా ఆగృహ యజమాని, పురుషునికే చెందుతుందీఅని."రోము"లో కూడ తల్లికంటే తండ్రికే ఆధిక్యత హెచ్చయింది. భార్యని పిల్లలను పురుషుడు ఏం చేసినా అడిగే అధికారం ఎవరికీలేదు వారినిఅమ్ముకున్నా చంపుకున్నా తనయిష్టం. గృహ యజమానికి దండనలేదు. ఆ విధంగా మనుష్యులు కుటుంబాలు కుటుంబాలుగా వ్యవసాయంతో పాటు, ఒక్కసారిగా ఏర్పడి పోయారని చెప్పడానికి వీలు లేదు, పురుషునికి స్థిరత్వం ఏర్పడింది ఆహారంకోసం అహర్నిశలూ అరాటపడడం తప్పింది. పట బాగాపండించటం మొదలు పెట్టాడు. అలా అన్ని సదుపాయాలు ఏర్పడుతూ వుంటే, స్త్రీని కూడా తనహక్కు ఖుక్తాలలో పెట్టుకుంటే, మరింత సుఖపడవచ్చునని, స్త్రీని ఇతరులతో ఒప్పందం చేసికొని తనకోసమే ప్రత్యేకంగా వుండేటట్లుగ కొనుక్కున్నాడు. అలా తన శక్తినిబట్టి ఒక స్త్రీనో, అంతకంటే ఎక్కువమంది స్త్రీలనో తనస్వంతం చేసుకోవడం, వారికి తనవల్ల పుట్టిన పిల్లలను తనుపోషించి వారి రక్షణ భారం అంతాతాను వహించడంమొదలు పెట్టాడు. దానితో సంఘం ఒక కుటుంబంగా సామూహిక బాధ్యతలు హక్కునుకలిగి ఉండడానికి మారుగ వ్యక్తిగతమైన బాధ్యతలు, హక్కులు మొదలయ్యాయి, కుటుంబం వ్యవస్థలో, అయితే ఆ కుటుంబాలు కేవలం నేటి విభక్త కుటుంబాల పద్ధతిలో కాకుండా, అవిభక్త కుటుంబాలపద్ధతిలో వుండేవి. అంతేకాదు. ఒకకుటుంబం మరొక కుటుంబంతో సంబంధం లేకుండా వుండేవి కావు. ఆ కుటుంబాల వారందరకూ కలిసి, ఒక పోట యిల్లు కట్టుకొని కాపురాలు చేయడం మొదలయింది. ఆ యిళ్ళకు చుట్టు ప్రక్కలే వ్యవసాయం చేసుకోవడానికి భూములు, యింకా పశువులను మెపుకోడానికి వుమ్మడి బీడులలో గ్రామ వ్యవస్థ మొదలయింది.

అయితే ఈ గ్రామ వ్యవస్థలో వ్యక్తిగతమయిన కుటుంబాలు వున్నప్పటికీ వ్యవసాయపు పనులను గ్రామ ప్రజలందరూ కలిసి మెలిసి చేసికొనే వారు, పండిన పంటను సమానముగా పంచుకొనేవారు. అంతేకాదు ఎప్పటికప్పుడు పొలాలను, ప్రతి కుటుంబంలోని సభ్యులకు సరిపడేటట్లు తిరిగి పంచుకుంటూ వుండేవారు. అలాకొంతకాలంవరకు గొప్పబీదల తారతమ్యం లేకుండ, వ్యక్తిగతమయిన లాభాలు ఆశించకుండ అందరూ సర్వసమానత్వంతో, కలిసి మెలిసి అన్ని కుటుంబాలు కలిసి ఏక కుటుంబమనేభావంతో గ్రామ మంతా ఒక సంఘంగా గడిపేవారు వాళ్ళల్లో వాళ్ళకు కొట్లాటలులేవు. ఎవరిపంట అయినా సరిగా పండకపోతే వాళ్ళకు మిగతావారు వారి పంటల్లోది పంచి యిచ్చేవారు.

అయితే ఈ పద్ధతిలో రాను రాను మార్పులు వచ్చాయి. వ్యక్తులలో సామూహిక భావన తగ్గుతూవచ్చింది. వ్యక్తి తనకు తాను లాభాలు పంచుకోవడం మొదలు పెట్టడంతో కొందరి పొలాలు ఎక్కువ సారవంతమైన వవడంవల్ల నేమి, నీటి సదుపాయం ఎక్కువగా వుండడంవల్ల నైతేనేమి, ఇతరుల కంటే వారు ఎక్కువ కష్టపడి పనిచేసుకోవడం వల్ల నేమి, యితరుల కంటే ఎక్కువగా పంట పండించుకొని అది తమకోసం దాచుకోవడం, తమకు తాము లాభాలు గడించు కోవడం మొదలు పెట్టారు. దాంతో గ్రామంలో గొప్ప, బీదల తారతమ్యం కొద్దికొద్దిగ మొదలయింది. ఆనాటి నుంచే మనుష్యుల మధ్య గొప్ప బీద అని ఈనాడు బాధిస్తున్న సమస్యకు బీజాలు ఏర్పడ్డాయి. అది రానురాను మరింత వృద్ధిపొంది మనిషికి మనిషికి మధ్య అభిప్రాయాలు ఏర్పడడం మొదలయింది.

ప్రతి వ్యక్తి తనకు వున్నదంతా. సంఘానికి పంచియివ్వాలనే సిద్ధాంతం ఆ అలవాటు యింకా యిప్పటికీ "ఎస్కిమో" జాతులలో వుండంటే ఆశ్చర్యంగానే వుంటుంది. ఎస్కిమోలలో ఏ వ్యక్తి అయినా ఎక్కువ లాభం గడిస్తే సంఘంలో అందరినీ విందుకు పిలచి, తనసంపదను అందరికీ పంచి యిచ్చేస్తాడట సంతోషంగా. అలా అందరిలోనూ ఒకడుగా వుండి, అందరి సభ్యతనూ సంపాదిస్తాడు. ఆటవిక జాతులలో, ముఖ్యంగా ఆఫ్రికాలోని ఆటవిక జాతులలో కూడ తమ కేది దొరికినా అందరూ కలిసి దానిని పంచుకునే అలవాటు యిప్పటికీ వుంది.

గ్రామాలలో అలా వ్యక్తిగతమయిన ఆస్థులను పెంచుకోవడం అలవాటయింది. దాంతో వివిధ వ్యక్తుల మధ్య పొలాల హద్దుల దగ్గర నీటి బంపిణీ దగ్గర, యిలాంటి విషయాల్లో ఏమన్నా అభిప్రాయ భేధాదా కీచులాటలు వస్తే వీటిని పరిష్కరించుకోవటానికి అన్ని కుటుంబాలలోని యజమానులు అంటే, స్త్రీలు, పిల్లలు మినహా, ఇంటింటికీ పెద్దలయినపురుషులందరూ ఎప్పటి కప్పుడు ఒకచోట కలుసుకుంటూ వుండేవారు.

అయితే ఆ పరిష్కారం ప్రభుత్వ పరంగా గాని, శాసన బద్ధంగా కాని వుండేది కాదు. అది కేవలం సాంఘిక బలంతోనే అచరించ బడేది. ఇలా అందరూ కలుసుకున్నప్పుడు వారి నందరినీ కలిపి "సమితి" అనే వారు. మన దేశంలో ఇలాంటి సమితులే ఇతర దేశాలలో కూడా వుండేవని తెలుస్తుంది చరిత్రను పరిశీలిస్తే.

ఈసమితిసభ్యులు వాళ్ళగ్రామంలో ఏర్పడ్డ తగాదాలనే కాకుండా, వారి గ్రామంపై ఏ ఆటవికులు గాని: మరొకరు గాని దాడి వెడలినప్పుడు ఎలా గ్రామాన్ని కాపాడుకోవాలో ఆ విషయాలన్నింటిని కూడ ఆలోచించి, ఎప్పటి కప్పుడు తమ సంఘాన్ని కాపాడు కుంటూ వుండేవారు. ఆ రక్షణ కేవలం సాంప్రదాయాను సారంగా ఇవ్వబడేదే గాని, రాజకీయ బలంతోనూ, శాసన బద్ధంగానూ మాత్రం కాదు. ఆ రోజుల్లో నేరస్తులకు శైక్షలేవు బంధించడం లేదు. సమాజంలో నలుగురి మాట చెవికెక్కించుకోని వారిని వెలివేసే వారు. వారికి నీరు, ఆహారం ఏమీ తమ గ్రామంనుంచి దొరకనిచ్చేవారు కాదు. అదే వారికి సమితి యివ్వగలిగిన శిక్ష.

వ్యక్తి కాలానుగుణంగా కోర్కెలను పెంచుకోవడం మొదలుపెట్టాడు. రాతియుగంలో కేవలం దొరికిన పచ్చి మాంసాన్నే తిని తృప్తిపడ్డ వ్యక్తి రాను రాను రుచులు తెలుసుకొని ఆహారం తీసుకోవడం, యిల్లు ఏర్పరచుకొని భార్యాపిల్లలతో సుఖంగా కాలక్షేపం చేసుకొనే స్థితికి వచ్చేప్పటికి కనీసపు అవసరాలు ఎక్కువయాయి. యింటికి కావలసిన సామాగ్రి, కట్టుకోవడానికి బట్టలు, అప్పుడే నెమ్మదినెమ్మదిగా తల ఎత్తుతున్న జ్ఞాన తృష్ణను తీర్చుకోవడానికి విద్య నేర్చుకోవడం యిలాంటివన్నీ మొదలయ్యాయి.

అవసరాలకు సరిపడ్డా గ్రామంలో వివిధ వర్గాల ప్రజలు తమని తాము విభజించు కున్నారు. ఒక వర్గంవారు పంటను పండించటం, మరొక వర్గంవారు బట్టలు నేయడం, యింకొక వర్గం వారు విద్య నేర్పడం, మరికొందరు వర్తకం చేయడం. ఇలా అన్ని అవసరాలకు సరిపడు ప్రజలందరూ అన్ని వర్గాలుగా చీలిపోయారు. అలా ఏర్పడిన వర్గాలనే మన దేశంలో వివిధ వర్ణాలంటాం. అయితే ఆ వర్ణాశ్రమం యిప్పటి పద్ధతిలో మొదలవలేదు. కేవలం అందరూ తలా ఒకపనీ పంచుకొనే పద్ధతిలో మొదలయింది. వంశపారంపర్యంగా ఆ వృత్తినే అవలంబిస్తూ వుండేవారు. అలా వృత్తి ధర్మంగా ఏర్పడ్డ వర్గాలు హిందూ సమాజంలో స్థిరపడిపోయాయి రానురాను. వారందరికీ తమ కష్టానికి సరిపడు ప్రతిఫలం ప్రజలు అంతా ఏకమ్మడిగా కలిపి యిస్తూవుండే వారు.

యిలా ప్రతి గ్రామంతమకు కావలసిన అవసరాలను ఇతరులతో అవసరం లేకుండా, తమకుతామే తీర్చుకో కలిగిన తన సర్వస్వం పత్నంగా వుండేది. ఇలా ఎక్కువ కాలం కొనసాగ లేదు.

"ఇంత సర్వసమృద్ధిగ, సంపన్నంగా పెంపొందిన గ్రామ వ్యవస్థలో మార్పు లెందుకు వచ్చాయి; ఎప్పుడు వచ్చాయి" అంటే దానికొక కారణముంది. ప్రపంచంలో అన్నిచోట్లా, అన్ని ప్రదేశాలలోనూ అందరుప్రజలు ఒకే మాదిరి, ఒకేసారి నాగరికతను పెంపొందించు కొంటూ రాలేదు. కొన్ని ప్రదేశాలలోని ప్రజలు చక్కటి గ్రామాలను ఏర్పరచుకునే స్థితికి అభివృద్ధి చెందితే, కొన్ని ప్రదేశాలలోని ప్రజలకు ఇంకా వ్యవసాయమే తెలియదు అలాంటి వారు ఈ గ్రామాలపై దండెత్తి, వారిని దోచుకోవడం మొదలు పెట్టారు. వారిని సుఖంగా వుండనీయ లేదు. అలా గ్రామాలను దోచుకుని, వాళ్ళని తమ అధీనంలో వుంచుకోవడం మొదలు పెట్టారు దాంతో సర్వసమృద్ధమైన గ్రామ వ్యవస్థ; రాజకీయ వాసన లేకుండా, కేవలం సాంఘిక బలంతో, సమితుల సహాయంతో సుఖ శాంతులతో వెలసిన గ్రామ వ్యవస్థలో చాలామార్పులు వచ్చాయి. పాలించేవారు,పాలి పబడే వారు అంటూ రెండు వర్గాలు ఏర్పడ్డాయి. అలా పరిపాలకులు ఏర్పడి చుట్టు ప్రక్కల గ్రామాలను గూడా ఆయించి హాటినికూడా లోబరచుకోవడం మొదలు పెట్టారు. వారు గ్రామాలకు దగ్గరలో తమ నివాసం ఏర్పరచుకుని నగరాలను కట్టుకున్నారు.

గ్రామాలలో ఎప్పటి మాదిరిగ వ్యవసాయం, చేతివనులు కొనసాగితే, నగరాలలో పరిపాలకులు ఉండి పరిపాలనను చూసుకుంటూ ఉండేవారు. అక్కడ వర్తకంకొనసాగేది. తర్వాత, కొన్ని గ్రామాలలో జనసంఖ్య రానురాను అభివృద్ధి చెంది, పెద్దవై నగరాలుగా రూపొందడం మొదలు పెట్టాయి. ఇలాగ్రామ వ్యవస్థరుతోడు పరిపాలనకూడ మొదలయింది.

తమను పాలించి, రక్షణ కల్పించే పరిపాలకు లుండడంవల్ల ప్రజలు తమ పనులు తాము చక్కబెట్టుకుంటూ, తీరిక సమయంలోకూడా ప్రపంచాన్ని గురించి, జీవితాల్ని గురించి ఆలోచించడం మొదలు పెట్టారు. వారిలో తలఎత్తే ప్రతి సందేహానికి ఆలోచనను సమాధానం ఒక్క భగవంతుడే అని పించాడు. అప్పటి నుంచి రకరకాల దేవుళ్ళను గురించి ఆలోచించడం, ఆ దేవుళ్ళకి గుడులను కట్టడం, ఆ గుడుల చుట్టూ ప్రజలు ఇళ్ళు కట్టుకోవడం మొదలు పెట్టారు. అలాకూడ దేవాలయాల చుట్టూనగరాలు ఏర్పడ్డాయి. అన్ని నగరాలకంటే, ఈదేవాలయపు నగరాలు భోగ భాగ్యాలతో తులతూగుతూ ఉండేవి. ఎంత పెద్ద దేవాలయం ఉంటే అంతగొప్ప ప్రజలు ఎంతో భక్తితో గుడిలో భగవంతుడికి తమ సంపదను సమర్పిస్తూ ఉండేవారు. ముఖ్యంగా మన దేశంలో, విదేశీయులు చాలమంది ముందుదేవాలయాలపై దండెత్తి, వాటిని కొల్లగొట్టి ధనాన్ని రాసులు రాసులుగా ఎత్తుకు పోయిన ఘట్టాలెన్నో ఉన్నాయి

ఇలాంటి నగరాలు మన దేశంలో పురాతన కాలంనుంచీ ఉన్నాయని మొహంజదారో, హరప్పా కట్టడాలు బయలు పడడంతో ఋజువయింది. ఇలాంటి పట్టణాలలో తీర్చి దిద్దిన వీధులు, ఉద్యాన వనాలు, రకరకాలైన ఆధునిక సౌకర్యాలుకూడ ఉండేవని శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

అయితే ఇక నగరాలలో పరిపాలనా వ్యవస్థ మొదట్లో చాల బాగుండేదట. ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని వారు ఆచరించేవారట. అంటే ప్రజలే తమ ప్రతినిధిని ఎన్నుకుని రాజుగా చేసేవారట. వీటినే గణరాజ్యాలు, లేక ప్రజారాజ్యాలు అనేవారు. బుద్ధుని కాలానికి గూడ మన దేశంలో ఈ ప్రజారాజ్యాలు; ప్రజలంతాసంఘంగా గుమి గూడి ప్రతినిధిని ఎన్నుకుని రాజుగా చేసుకోవడం అమలులో ఉన్నాయి. బుద్ధుని తండ్రి కూడ అలాంటి ప్రతినిధే. ఆ ప్రతినిధి ప్రజల బాగోగులను సరిగాచూడక పోతే అతనిని తీసివేసి, మరొకరిని ఆ స్థానంలోకి ఎన్నుకునే అధికారం ప్రజలకందరికీ ఉండేది. అంతే కాకుండా ఆ రాజుకి ఎప్పటి కప్పుడు సలహాలివ్వడానికి, ఆ రాజుని అదుపులో పెట్టడానికి కొందరు మంత్రులుకూడ ఉండేవారు.

కొందరి అభిప్రాయం ఏమిటంటే, "ఇలాంటి పరిపాలనా వ్యవస్థ లేదు మొదట్లో. రాజుకి అధికారం ప్రజల నుండి కాదు లభించేది. రాజు భగవంతుని దగ్గరనుంచి అధికారాలను తెచ్చుకుండాడని ప్రజలు నమ్మే వారు" అని "ప్రజలందరూ కలిసి తమని పరిపాలించ డానికి, తమ బాగోగులను చూడడానికి, ఎవరినైనా ఎన్నుకుని అలా ఎన్నుకున్న వానికి కొన్ని హక్కులు 1 అధికారం ఇచ్చి అతని అధి కారానికి తామంతా లొంగి ఉంటామనే ఒప్పందానికి వచ్చారని" మరి కొందరి అభిప్రాయం

అయితే ఈ అభిప్రాయాలన్నింటిలోను ఏ కొంచెమో సత్యం కనపడుతుంది. కాకపోతే దేశంలోనూ పూర్తి సత్యం గోచరించదు. నిజానికి పరిపాలనా వ్యవస్థల నన్నింటిని కాల క్రమేణా నాడాటుతూ వచ్చిందనేచెప్పాలి

రానురాను ఆప్రతినిధులను, తమ అధికార బలాన్ని దుర్వినియోగ పరచు కోవడం మొదలు పెట్టి ప్రజలను హింసించడం మొదలుపెట్టారు. పరిపాలకులకు; పాలింపబడే వారికి లోగడ పెద్ద అభాతం ఏర్పడింది. చుట్టు ప్రక్కల రాజ్యాలను జయించడం ఒక కళగా ఉపాసించడం మొదలు పెట్టారు.

(ఇంకాఉంది)

లోకసభ మరుసటి సమావేశము

న్యూఢిల్లీ, సెప్టెం 17

రెండవ లోకసభ 15వ సమావేశం సోమవారము, నవంబరు 20వ తేదీన ప్రారంభించాలని నిర్ణయించబడినట్లు లోకసభ కార్యదర్శికాలయం పత్రికా ప్రకటనలో వెల్లడించింది.

తెలంగాణాలో

సాధుసుబ్రహ్మణ్యం పాదయాత్ర

హైదరాబాదు, సెప్టెం 17

తెలంగాణా ప్రాంతంలో మద్య నిషేధం అమలు జరగాలన్న ప్రతిపాదనకు ప్రజల తోడ్పాటు సహకారం సంపాదించుటకై యీనెల 11వ తేదీ నుంచి శ్రీ సాధు సుబ్రహ్మణ్యం తెలంగాణా జిల్లాలలో పాదయాత్రి ద్వారా పర్యటిస్తున్నారు. షెడ్యుల్‌లో యీనెల 11 న జరిగిన బహిరంగ సభలో సాధు సుబ్రహ్మణ్యం మద్య నిషేధ చట్టం తెలంగాణాలో అమలు పరచవలసిన అవసరాన్ని వివరిస్తూ ఉపన్యసించారు. సభకు శ్రీమతి ప్రభావతీదేవి అధ్యక్షత వహించారు.

తెలంగాణాలో వెంటనే మద్య నిషేధం అమలు పర్చాలని శ్రీ సాధు సుబ్రహ్మణ్యం నిర్వహిస్తున్న ఉద్యమాన్ని సమర్థిస్తూ మెదక్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఆర్. నరసింహారెడ్డి ఒక ప్రకటన చేశారు. తెలంగాణా ప్రాంతంలో కూడ మద్యనిషేధ చట్టం అమలు పరచుటకు రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయాన్ని దానిలో వ్యక్తంచేశారాయన.

నగరానికి ఒరిస్సా గవర్నరురాక

హైదరాబాదు, సెప్టెం 17

ఒరిస్సా గవర్నరు సెప్టెంబరు 28వ తేదీన హైదరాబాదు వచ్చి ఇక్కడ మూడురోజులపాటు వుంటారు. ఈ సందర్భంలో ఆయన నిలోఫర్ వైద్యశాల, సాలార్‌జంగ్ మ్యూజియమ్, పరిపాలనా సిబ్బంది కళాశాల, గోలకొండ, ఇంకా నగరములోని ఇతర దర్శనీయమైన స్థలాలను సందర్శిస్తారు. సెప్టెంబరు 24 న మైసూరు రాష్ట్రం బీదరు జిల్లాలోని మానిక్ నగర్‌ను కూడా దర్శిస్తారు 25 వ తేదీ రాత్రి బయలుదేరి వాల్తేరు వెడతారు.

10 వ మహత్తర వారము

శాస్త్రీయమైన సంగీతములో నిండిన, సాంఘిక చిత్రము

ఎ. వి. ఎమ్స్

ఛాయ

(హిందీ)

తా॥ ఆషాఖాన్, సునీల్ దత్, నిరూపారాయ్, నజీర్ హుస్సేన్, మోహన్ ఖోటె, లలితాపావర్,

ప్రభాత్ - హైదరాబాద్.

నేడు 8 ఆటలు: 2-45, 6-15, 9-30.

(Bahar)

12వ సంయుక్త వారం!

సాహస శౌర్యములతో సంగీత సాహిత్యములతో, అమర కవ్వాల మనస్సు హరించిన మానవ వీరుని గాథ.

సంగీతం: పెండ్యాల.

సాగర్ - హైదరాబాద్.

2.00, 6-00, 9-30 గం॥

అలంకార్ - సికింద్రాబాద్.

ఆటలు: 6-15, 9-30 గం॥

రామా మోహన్

వరంగల్. నిజామాబాద్.

—విజయ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

విశ్వశాంతి పిక్చర్స్

విప్లవ స్త్రీ (తెలుగు)

దర్శకత్వం: తిరుముగం సంగీతం: పామర్తి

సంభాషణలు: సముద్రాల (జూనియర్) లిరిక్స్: సముద్రాల (సీనియర్)

తా: ఆనందన్, ఎమ్. ఆర్. రాధ. పుష్పలత

రీగల్ - హైదరాబాద్ రాహత్ - ముషీరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 6-15 మరియు 9-30.

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల

హైదరాబాద్-బి

49.02 మీ (612 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11.40 హైదరాబాద్ ఎ వలె 12-10 షేక్ హుసేన్ సాహెబ్ క్లారినెట్, 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 ఎ.కె కమలమ్మాళ్, 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7.00 తె-వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-45 హైదరాబాద్ ఎ వలె 8-00 ఘనరాగతాళం: నిలయవిద్వాంసుడు, 8-15 హైదరాబాదు ఎ వలె, 9-15 ఎ.కె కమలమ్మాళ్, 9-30 పాదుకా పట్టాభిషేకం సంగీత రూపకము, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసారనిశేషాలు, 7.00 తె-వా 7-15 కె. శ్రీనివాసులు: వీణ, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12-10 వేణువు: నిలయవిద్వాంసుడు, 12-30 కార్మికులకార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 వేరంటం 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని (హైదరాబాదు నుండి రిలే). 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే). 8-00 కె. శ్రీనివాసులు: వీణ. 8-30 ఉభయ కుశలోపరి- హాస్యలహరి, 8-45 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే), 8-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 విజయవాడవళ్లి, 7-45 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 8-00 ఆం-వా, 8-1 హిం-వా, 8-30 ఎస్.వి. దేశ్‌పాండే: ఖయాల్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 సుగమ్ సంగీత్, 1-15 ఎస్.వి. దేశ్‌పాండే: ఖయాల్, 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వలె, 2-10 ఉ-వా, 2-30 హైదరాబాద్ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని, 6-30 నగరవాణి, 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 ఆటల డయరీ, 7-45 రేడియో వార్తావాహిని, 7-55 విరామసంగీతం 8-00 హిందీకే ప్రసిద్ధపత్రకార్: ఇంద్రవిద్యా వాచస్పతి ప్రసంగము(హిందీ) వి. విద్యాలంకార్, 8-10 విరామ సంగీతం. 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-25 విరామ సంగీతం. 8-30 ఎస్.ఎస్. శ్రీనివాసన్: వేణువు 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 శ్రద్ధాంజలి- శ్రీ విష్ణు నారాయణ భట్ఖండే 25 వ జయంతి ఉత్సవము రచన, నిర్వహణ: వి.వి. శ్రీ. ఖండే, 10-15 ఎస్ వి దేశ్‌పాండే: సితార్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

పశువుల మంచి పోషణకు

ఎల్లప్పుడు ఉపయోగించండి.

రాకెట్ - బ్రాండ్

తవుడు మరియు తవుడు చెక్కలు

హోల్ సేల్ మరియు ఎక్కువగా కావలసినవారు సంప్రదించండి:

హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

మసరత్ మంజిల్, అబిడ్‌రోడ్, హైదరాబాద్-(ఆం. ప్ర)

ఫోన్ నెం: 85774. గ్రామ్స్: రోలర్ ఫ్లోర్.

6వ సంయుక్త వారం!

విఠల్ ప్రొడక్షన్స్

వరలక్ష్మి వ్రతం (తెలుగు)

తా॥ కాంతారావు కృష్ణకుమారి, రాజనాల.

దీపక్ మహల్ హైదరాబాద్. ఆటలు: 9-00, 6-15, 9-30.

చిత్రా సికింద్రాబాద్. ఆటలు. 6-15, 9-30

మార్కండేయ - వరంగల్.

తదుపరి మార్పు: ప్రభాత్ నిజామాబాద్. వెంకటలక్ష్మి ఖమ్మం. తీరందాజ్ కరీంనగర్.

—పూర్ణా పిక్చర్స్ విడుదల

4 వ సంయుక్త వారం!

నగర వార్త

రాష్ట్ర ఫార్మసీ కౌన్సిలు సమావేశం

రాష్ట్రవైద్యశాఖ డైరెక్టర్ డా॥ కె.ఎస్. రావు అధ్యక్షతన ఈ నెల 2వ తేదీన యిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ సమావేశములో ముందుల ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చలు జరిగాయి. సమావేశానికి హాజరయిన వారిలో ఫార్మసీ కౌన్సిల్ అధ్యక్షులు (రాష్ట్ర వైద్యశాఖాధికారి, డా॥ కె. ఎస్. రావు, కౌన్సిల్ ఉపాధ్యక్షులు రాజా కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ డి. వి. కృష్ణమూర్తి, శ్రీయుతులు ఎ.టి యం. అబ్దుల్ ఖాదర్, ఎ.వి. రామలింగం, వి.ఎస్. వెంకట సుబ్బు, వి, కాళిదాసు, రాష్ట్ర శాసన మండలి ఉపాధ్యక్షులు గోకరాజు సుబ్బరాజు, కె. అప్పారావు జి.కే ఆగస్టిన్, కె. కృష్ణ మూర్తి జి. సత్యనారాయణ, టి.వి. గుప్త, కె.వి. శాస్త్రి కలరు.

ముస్లిం వెనుకబడ్డ తరగతులు, వెనుకబడ్డ కులాల అఖిల భారత సమాఖ్య రాష్ట్రీయ శాఖ నూతన కార్యవర్గం

పునర్నిర్మించబడ్డ ముస్లిం వెనుకబడ్డ తరగతులు, వెనుకబడ్డ కులాలకు చెందిన అఖిల భారత సమాఖ్యకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ శాఖకు నూతన కార్యవర్గ అల్లాజీ మహ్మద్ తురాబ్ అధ్యక్షతన యేర్పడినది. ఈక్రిందివారు కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

ఉపాధ్యక్షులు: అబ్బాస్ సుభాన్, మహ్మద్ అలీ, కార్యదర్శులు మీర్జా మొహియుద్దీన్, జమీల్ అహ్మద్, కోశాధికారి జహాంగీర్ అలీ అన్సారీ.

తూనికలు కొలమానముల చట్టం ఉల్లంఘన నేరానికి జరిమానా

తప్పుడు తూనికలు ఉపయోగించిన నేరానికి సుల్తాన్ బజారులోని ఇత్తడి దుకాణదారు శ్రీ సత్యనారాయణకు 1961 ఆగస్టు 21 వ తేదీన హైదరాబాదు నగర మేజిస్ట్రేటు రు. 60 ల జరిమానా విధించారు.

.....

ఉస్మానియా పట్టభద్రులసంఘ రాఫిల్

హైదరాబాద్, సెప్టెం 17

ఉస్మానియా పట్టభద్రుల రాఫిల్‌కు ముఖ్య మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య వచ్చే నెల 1 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు. ఉస్మానియా పట్టభద్రుల సంఘం రూ॥ 10 లక్షలు రాఫిల్‌ను నిర్వహించనిశ్చయించింది దీనిలో 50 శాతము యూనివర్సిటీ ఎండోమెంటు నిధికి అందజేయబడుతుంది. మిగిలిన మొత్తం యు. డబ్ల్యు. పి. వి. కాలేజికి వినియోగించబడుతుందని తెలుస్తున్నది.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

యూనిట్;- హిందుస్తాన్ కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటి లిమిటెడ్., కలకత్తా-1.

నోటీస్

మహబూబ్‌నగర్ ఎం. ఐ. పి, సర్వేదివిజన్ నెంబర్ 1. సూపర్ వైజర్ శ్రీ పి. రామస్వామిపేర మాచేజారిచేయబడిన నెం.1089664 పాలసీ పోగొట్టుకపోయినదని మాకు తెలియజేయబడినది. పాలసీయే రీతిలో గూడ యితరులకు మార్చుటకాని కుదువపెట్టుటగాని జరుగలేదు. ఈ రోజు నుండి 15 రోజులలోగా యీ కార్యాలయానికి సరియైన ఆక్షేపణలు రాకున్న పై పాలసీని రద్దుపరచి ఆయన పేర డూప్లికేటు పాలసీ జారీచేయబడుతుంది.

సం॥ అసిస్టెంటు డివిజనల్ మేనేజర్.

సోమవారము నుంచి బుధవారము వరకు

పగలు 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీలు

పెండ్లిచేసి చూడు

(తెలుగు)

చిత్రాటాకీస్

సికింద్రాబాద్.

లేఖిని

లావుని భూములను సాగుచేయు బీదరైతుల దుస్థితి

ఆర్యా!

8 సంవత్సరముల క్రిందట సంగారెడ్డి, రాజంపేట బీదరైతులకు సాంఘిక సంక్షేమాధికారుల సిఫారసుపై బీడు భూములను పంచిపెట్టుట జరిగింది శాని నేటివరకు అవి పట్టాలు కాలేదు. పట్టాలుకానందున రైతులకు యెన్నో విధాల నష్టమున్నది. సబ్సిడి, వ్యవసాయశాఖనుండి విత్తనములు యెరువు భూమి తనఖా బ్యాంకునుంచి ఋణం చావులుతవ్వుకొనుటకు ద్రవ్య సహాయము తదితర సహాయాలు లభించుటలేదు గత సంవత్సర మీవిషయం ప్రభుత్వ పరిశీలనకు కూడ వచ్చినది. ఖుష్కి బీడు భూమి ఐదు యెకరాల కంటె మించి ఎవరికీలేదు. ప్రతి సంవత్సరము పండివా పండనన్నా మితి మీరిన పన్ను యిచ్చుకోలేక బీదరైతులు బాధపడుచున్నారు. "ఎక్కువ తక్కువలు సర్దుబాట్లు చేస్తున్నాము. తప్పులు సరిచేసి పైకి పంపాలి మంజూరీయై వచ్చిన తరువాత పట్టాలు అగునని" ప్రభుత్వ సిబ్బంది ప్రజలను కచేరీలకు తిప్పుతూ నానాబాధలపెడుతున్నారు. హరిజనులు, యర్కులవారు, వడ్డెరవారు వెనుకబడ్డ కులాలు పట్టాల కొరకు కొండంత ఆశతో నున్నారు. కనుక ప్రభుత్వము వెంటనే చర్య తీసికొని పట్టా అమలు జరిపించాలని కోరుచున్నాను.

ఇట్లు

దేవీప్రసాద్ యాదవ

...—

విజయవాడ రోటరీక్లబ్ సమావేశం

విజయవాడ, సెప్టెం 16

ఏ పురపాలక సంఘ మయినప్పటికీ తనకు వచ్చే స్వల్పరాబడితో పౌరులకు కావలసిన కనీస సౌకర్యాలయినమంచి నీటి సరఫరా, మురుగు నీటి పారుదల సౌకర్యాలు, పారిశుద్ధ్యం, రహదార్లు, విద్యాసౌకర్యాలు చేకూర్చాలంటే రాష్ట్ర ప్రభుత్వం తగిన గ్రాంట్లు, అప్పులు ఇవ్వవలసివుంటుందని విజయవాడ పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు డాక్టరు తెన్నేటి వెంకట శేషాచలపతిరావు యీవారం యిచట జరిగిన రోటరీక్లబ్ సమావేశంలో "విజయవాడ కనీసఅవసరాలు" అనే విషయం మీద మాట్లాడుతూ అన్నారు.

క్లబ్ అధ్యక్షులు శ్రీ చింతా సత్యనారాయణ రావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షులు డాక్టరు కల్లూరి శ్రీ రామమూర్తి ఉపన్యాసకునిపరిచయం చేశారు.

శ్రీ చలపతిరావు తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: "విజయవాడ పురపాలక సంఘం అధీన ప్రాంతాల్లో నివసించే ప్రజల్లో ముగ్గురిలో ఒకరు మురికివాడలలోనివసిస్తున్నారు. మురికి వాడలలోనివారికి తగిన ఆరోగ్య వసతులు చేకూర్చడం చాలా అవసరము. దీనికి రోటరీలాంటి సంఘ సేవాసంస్థలు పూనుకోవాల్సి వుంటుంది."

ఆయన ప్రస్తుతం వున్న సౌకర్యాలను వివరిస్తూ మనిషికరికి 80 గాలన్ల మంచి నీరు కావలసి వుండగా 10 గాలన్‌ల మంచినీరు మాత్రం ఇవ్వడం జరుగుతున్నదన్నారు. ప్రజలందరికీ నీరు సరఫరా చేసేందుకు తగినన్ని పైపులుగాని, ఇండ్లపంపులు గాని లేవన్నారు.

మురుగునీటి పారుదల, రోడ్లు

8 మైళ్ళ ప్రాంతంలో విజయవాడలోని మురుగు కాల్వలు వ్యాపించి వున్నవనీ 1 వెయ్యి అడుగులకు ఒకరు చొప్పున కాల్వలను శుభ్రంచేసేవారిని నియమించవలసి వుండగా 125 మంది మాత్రం కూలీలు ఇప్పుడుపనిచేస్తున్నారనీ ఆయన అన్నారు.

విజయవాడలో 73 మైళ్ల పొడవు రోడ్లు వున్నవనీ వాటిని శుభ్రం చేసేందుకుతగినంతమందిలేరనీ చెత్తకుండీలు, పాయిఖానా డిపోలూ వార్డుకు ఒకటి కూడా లేవనీ ఆయన అన్నారు. పట్టణంలోని 20 వేల ఇండ్లలోనూ 8 వేల ఇండ్లలో పాకిదొడ్లు లేకపోవడము ఘోరమైన విషయమన్నారు.

కార్మికబద్ధంగా ఊరు పెరగలేదు

విజయవాడ క్రొత్తబస్తీ క్రమబద్ధంగా పెరగకపోవడం, ప్లానుప్రకారం ఇండ్లు నిర్మించకపోవడం జరిగిందనీ ఇందుచేతనే నూర్యారావుపేట లాండి పేటలో వానకురిస్తే రోడ్లన్నీనీటితోనిండిపోవడం, బురద పేరుకుపోవడం జరుగుతున్నదన్నారు.

ఆయన ప్రసంగములో విజయవాడలో 17 వేల ఇండ్ల శామండులు మాత్రం పన్నులు కడుతున్నారనీ మిగిలిన ఇండ్ల శామండులు డైరెక్టుగా పన్నులు కట్టడం లేదనీ తలకు ఖర్చు 15 రూపాయలు వుండగా రాబడి 10 రూపాయలు వున్నదని అన్నారు.

కార్యదర్శి శ్రీ దెందులూరి వైద్యనాథ కృష్ణమూర్తి అభినందనలు తెలిపారు.

[మా. వి]

బొగ్గు సరఫరా మెరుగు పరచడానికి చర్యలు

ఉత్పత్తిదార్లు, వాడకందార్ల సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెం 17

బొగ్గు సరఫరా విషయములోని ప్రాధాన్యక్రమాలు, సమాన పంపిణీకి తీసుకోవలసిన చర్యలూ ఈవారం జరిగిన బొగ్గు ఉత్పత్తిదార్లు, బొగ్గు వాడకముదార్ల సమావేశములో చర్చించబడినవి కేంద్ర ఉక్కు,గనులు ఇంధనాల శాఖామంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు, భారతప్రభుత్వము తాలూకు ఇందుకు సంబంధించిన మంత్రిత్వశాఖల ప్రతినిధులూ,ప్రణాళికారచనాసంఘం ప్రతినిధులూ, బొగ్గు ఉత్పత్తిదార్లు, వాడకందార్ల ప్రతినిధులూ ఈ సమావేశానికి హాజరైనారు. కేంద్రమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి విషయములో కొరత లేదనీ బొగ్గు రవాణాయే సమస్య అయినదనీ, దేశావసరాలకు సరిపడినంత ఉత్పత్తి అవుతుండగా విదేశాల నుంచి దిగుమతి చేసుకునే మనస్తత్వాన్ని విడవాడాలనీ, బొగ్గుపంపిణీ గురించి అభిప్రాయాలను తెలియజేయాలనీ కోరారు. రవాణాకు సంబంధించిన ఇబ్బందులనుకూడా ఆర్థిక పురోభివృద్ధి కృషిరీత్యా ఉత్పన్నమైన వేనని, తృతీయ ప్రణాళిక ఆఖరుకు 20,000 పెట్టెల వేగనులుఉత్పత్తి కాగలవనీ, అందులో 6000 వేగనులు అదనముగా 40 మిలియను టన్నుల బొగ్గు రవాణాకు ప్రత్యేకించబడగలవని తెలియజేశారు. బొగ్గు రవాణా ప్రణాళికాబద్ధముగానూ, సమన్వయ సద్ధతిలోనూ కొనసాగితే ఎక్కువ పెట్టెయోజనాలుండగలవని పలువురు అన్నారు.

—...

జాతీయ సాంకేతిక శిక్షణ వారోత్సవాలు

ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రం ప్రత్యేక కార్యక్రమాలు

హైదరాబాద్, సెప్టెం 17

జాతీయ సాంకేతిక శిక్షణ వారోత్సవాలు నేటి నుంచి 28 వరకూ నిర్వహింపబడుచున్నాయి. ఈసందర్భంలో ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం యీ క్రింది ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారము చేయనున్నది.

సెప్టెంబరు 19వ తేదీ మధ్యాహ్నం 12-30, 1-00గంట మధ్య సాంకేతిక విద్యాశిక్షణ అన్నప్రత్యేక కార్యక్రమము, రచన: శ్రీ వాయని సుబ్బారావు, సెప్టెంబరు 20, రాత్రి 8-40 గంటలకు కర్నల్ ఎస్ ఎస్.డాక్కాచే "సైన్యములో సాంకేతిక శిక్షణ-కొన్నివిశేషాలు" అన్న విషయముపై తెలుగులో ప్రసంగము సెప్టెంబరు, 28 మధ్యాహ్నం 12-30, 1-00 గంటల మధ్య సాంకేతిక విద్య అంటే ఏమిటి అన్న అంశముపై తెలుగులో ప్రసంగము.

— —

క్షయవ్యాధి నివారణ చీట్ల అమ్మకం

హైదరాబాద్, సెప్టెం 17

పన్నెండవ క్షయవ్యాధి నివారణ చీట్ల అమ్మకము ఉద్వసాసికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య 1961 అక్టోబరు 2వ తేదీన ప్రారంభోత్సవము చేస్తారు. హైదరాబాదు, సుల్తాన్ బజార్ లోని భారత వైద్య సంఘము భవనములో జరిగే యీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహిస్తారు. పదకొండవ చీట్ల అమ్మకము ఉద్యమ పంథరములో ఎక్కువ మొత్తాలు సేకరించిన వారికి ఆ నాడు బహుమతులు కూడా అందజేస్తారు.

— —

సంగారెడ్డిలో స్త్రీలకు కండెన్స్‌డ్ కోర్సు ప్రారంభం

సంగారెడ్డి, సెప్టెంబర్ 17

సంగారెడ్డి వనితా మండలి యీ సంవత్సరం స్త్రీలకు విద్యాసౌకర్యము యేర్పాట్లు చేసింది. కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ వారిస్తున్న ద్రవ్య సహాయముతో 25 మంది స్త్రీలకు 8 వ తరగతివరకు విద్యాబోధన యేర్పాట్లు చేసింది. ఈ కోర్సు గత మాసారంభం నుండి నిర్వహింపబడుచున్నది.

చిన్న పిల్లలకు (కిండర్ గార్డెన్) కూడ ప్రారంభించబడింది. వనితా మండలి నూతన భవనములో దీనికి వనితా మండలి అధ్యక్షురాలు శ్రీమతి పి. శాంతారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఇప్పుడు 20 మంది పిల్లలతో ఒక ఉపాధ్యాయినితో ఈ శిక్షణ కేంద్రము నడుస్తున్నది. దీని యేర్పాటుకు పటాన్‌చెరు పంచాయతి సమితివారు, స్థానిక ప్రభుత్వ కార్యాలయోద్యోగులు సహాయము చేశారు ఇంకా నూతన భవనాలు నిర్మించిరానున్న సంవత్సరములో వికలాంగులైన స్త్రీలకు ఒక సంస్థ ప్రారంభించాలనుకుంటున్నారు.

విదేశీ స్నేహసంఘ ప్రతినిధుల సమావేశానికి నిర్ణయింపబడిన ప్రతినిధులు 18వ తేదీన హైద్రాబాద్‌లో గోల్కొండ కోటను సందర్శించారు.

సంగీత నాటక అకాడమీ ఎగ్జిక్యూటివు బోర్డు నూతన అధ్యక్షుడుగా మైసూరు మహారాజా

న్యూఢిల్లీ, సెప్టెం 17

ఎనిమిది మంది సభ్యులతో కూడి రిజిష్టరు కాబడిన ఒక కొత్త అడహాక్ కార్యనిర్వాహక సంస్థ యీ నెల 11 నుంచీ సంగీత నాటక అకాడమీ విధి బాధ్యతలను స్వీకరించింది.

మైసూరు గవర్నరు శ్రీజయచామరాజ వడయార్ బహదూరు యీ కార్యనిర్వాహక సంస్థ అధ్యక్షులు. ఇతర సభ్యులు:- శ్రీ డి. ఎల్. మెహటా(మయ్యర్, (లా కమిషన్ అధ్యక్షులు). శ్రీ ఎస్.ఎస్. మోజందార్ (కేంద్రసమాచార, రేడియోమంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి). శ్రీ ఎస్. ఆర్. కే. ఎం వి., శ్రీధనీర (కేంద్ర పునరావాస కల్పన మంత్రిత్వశాఖ కార్యదర్శి). శ్రీఎ కె.ఘోష్, శ్రీ జి. వి. మాథూర్, శ్రీ ఎ.వి. వెంకటేశ్వరన్ రెగ్యులర్ కార్యనిర్వాహక సంస్థ ఏర్పడేదాకా కొలది వారాల పాటు యీ అడ్‌హాక్‌బోర్డు పని చేస్తుంది. ఈ కొత్త సంస్థకూడా సంగీత, నృత్య, నాటక కళల పరస్పర వినియోగం, నాటక కేంద్రాల స్థాపన, భారతీయ, సంగీత, నృత్య, నాటక సాహిత్యాల ప్రచురణ, ప్రాంతీయ లేక రాష్ట్ర సంగీత, నృత్య, నాటక అకాడమీలు కార్యకలాపాల సమన్వయం, జానపద సంగీతం పునరుద్ధరణ, అమెచ్యూర్ నాటకసంఘాలకు ప్రోత్సాహం మొదలైనవాటిని నిర్వహిస్తుంది.

సంగీత నాటక అకాడమీ రిజిస్టర్డు కార్యాలయంవచ్చేనెలనుంచీ న్యూఢిల్లీలోని ఫిరోజ్‌షా రోడ్డులోగల రవీంద్ర భవన్‌లో వెలువొందుతుంది.

...—

గంగానది వరదలు

లక్నో, సెప్టెం 16

గంగానది నీటిమట్టం తిరిగి పెరుగుతున్నటుల వారణాసి, అలహాబాద్ ఘాజిపూర్, బాలియనుండి వార్తలు చేరుతున్నాయి. నిన్నటినుండి వారణాసిలో ప్రమాద స్థాయికి మూడు అడుగులు అధికంగా గంగానది నీరు ప్రవహిస్తున్నది. అలహాబాదు జిల్లాలో 4వందల గ్రామాలు 71 వేల 5వందల ఎకరాలభూమి వరదనీటి మయమైంది

ఒరిస్సాలో నదుల పొంగు

కటక్, సెప్టెం 16

ఒరిస్సాలో మళ్ళీ నదులు పొంగుతున్నాయి. ఈ రాష్ట్రంలో మూడవ మారుగ నదుల పొంగువలన వరదల ప్రమాదం ఏర్పడుతున్నది. మహానది దాని ఉపనదులు ఉరవళ్లు తొక్కుతూ పొంగి ప్రవహిస్తున్నాయి.

.....

స్విట్జర్లాండుకు భారత రాయబారి నియామకం

న్యూఢిల్లీ, సెప్టెం 17

ప్రస్తుత బెల్జియమ్, లక్సెమ్‌బర్గులకు భారత రాయబారిగా వున్న డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ రాఫ్ స్విట్జర్లాండుకు భారత రాయబారిగాను, దానితో పాటు వాటికన్‌కు దౌత్య మంత్రిగానూ నియమితులయ్యారు. ఆయన 1961 డిసెంబరులో తమ క్రొత్త పదవిలో చేరారని భావించబడుతూంది.

— —

జాతీయం చేయబడ్డ పాఠ్యపుస్తకాల అమ్మకం జరుగుటకైహైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ యేర్పాటు చేసిన దుకాణాలు ఆదివారాలు మినహా మిగతా రోజులలో ఉదయం 9-12 గంటల మధ్య మధ్యాహ్నం 3 గంటలనుండి 8 గంటలవరకు తెరిచి వుంచబడతాయి.

చౌకగా అనువాదంచేసే యంత్రాలు మార్కెట్‌లో ప్రవేశపెట్టబడగల అవకాశం

లండన్, సెప్టెం 17

ఒక భాషలోనుంచి మరొక భాషలోనికి పదజాలమును అనువదించే యంత్రాలు సంవత్సరములో అమ్మకమునకు వచ్చే అవకాశము కనిపించుతున్నది. లండన్ చేరువలోని చెడ్డింగ్టనులో జరుగుతున్న ఒక అంతర్జాతీయ సమావేశములో అమెరికా ప్రతినిధి డాక్టరు ఎల్. ఇ. డాన్ ఉర్డు యీసంగతి చెప్పినారు. మనుష్యులచేత చేయించే అనువాదములకంటె యంత్రాలుచేసే అనువాదాలు ఖర్చుకూడా తక్కువగా ఉంటుందట.

రష్యన్ భాషలోని సాంకేతిక శాస్త్రీయ పదజాలమును గంటకు 8,600 పదముల చొప్పున అనువదించే యంత్రాలను మూడు వాలుగు సంవత్సరాలలో బ్రిటన్ నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ తయారు చేస్తుందట. ప్రపంచము మొత్తముమీద 20,000 శాస్త్ర వైజ్ఞానిక పత్రికలున్నవి. సగమునకు 8 పార్శ్వగుల చొప్పున ఇచ్చి ఆ పత్రికలన్నింటిలోని అంశాలనూ ఒక భాషలోనికి అనువదింప చెయ్యాలంటే సంవత్సరానికి పౌ2,000,000 లు అవుతుందని బ్రిటన్ నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ డైరెక్టరు సర్ గార్డన్ సదర్లెండ్ వివరించారు. పోనీ అంత డబ్బూ ఇద్దామనుకున్నా అనువాదకులు దొరకడంలేదు. — —

వ్యవసాయ అవసరాలకు ఇనుము, ఉక్కు సరఫరా

కేంద్ర సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, సెప్టెం 17

సమాజ వికాసవ్యవహారాల కేంద్ర సంఘము నిన్న ప్రధానమంత్రి అధ్యక్షత క్రింద సమావేశమైనది. జులైలో జరిగిన రాష్ట్ర సమాజ వికాస పంచాయతీ వ్యవహారాల మంత్రుల సమావేశము చేసిన సిఫార్సులను యీ సమావేశము చర్చించింది. ప్రధాన సిఫార్సులలో ఏకీభవించారు. వ్యవసాయ పనులకు ఇనుము, ఉక్కు, లోగ్గు తగినంత సరఫరా చేయాలన్న విషయాన్ని గురించి ప్రస్తుత పంపిణీ విధానాన్ని సమీక్షించాలన్నారు. ఆహారధాన్యాల ధరల నిర్ణయము విధానము త్వరలో రూపొందించి అమలు జరపాలన్నారు. వ్యవసాయోత్పత్తులు, పంచాయతీ రాజ్య, సహకార సంఘాల దృష్ట్యా సమాజ వికాస కార్యక్రమాభివృద్ధిని గురించి చర్చించారు.ప్రణాళికారచనా సంఘము ఉపాధ్యక్షుడు శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ సి. ఎం. త్రివేది, శ్రీ శ్రీమన్నారాయణ్, టి. ఎన్. సింగ్, ఎ. ఎస్. ఖోస్లా, కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టరు పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ కేంద్ర సమాజ వికాస మంత్రి శ్రీ ఎస్. కె. డే, ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరైనారు.

——

వన్నెల గ్రామములో వినాయక చవితి

నిజామాబాదు, సెప్టెంబర్ 17

పంచాయతీ కార్యాలయము వన్నెలలో వినాయక చవితి మహోత్సవము యీ మాసం 18న ప్రారంభింపబడినది. అనంత చతుర్దశివరకు యీ వుత్సవాలు కొనసాగుతాయి.

శ్రీయుతులు రాం కిషన్‌రావు దేశాయి, ఎ. నర్సయ్య (సర్పంచ్), కిషన్ రావు (ఉప సర్పంచ్), యువజన సంఘ కార్యకర్తలు రాజేశ్వరరావు, ఎస్. రాములు యీ వుత్సవ నిర్వహణకు మిక్కిలి తోడ్పడుచున్నారు. ప్రతిరోజు రాత్రికి భజనలు తదితర కార్యక్రమాలు కడుపుత్సాహముతో నిర్వహింపబడుచున్నవి.

అక్టోబరు 2వ తేదీ గాంధీ జయంతి

జీతంతోకూడిన సెలవుదినముగా యజమానులకు ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెం 17

ఎటువంటిజీతమునష్టంలేకుండాపని వారందరూ గాంధీ జయంతి ఉత్సవములో పాల్గొనేందుకు వీలు కల్పిస్తూ అక్టోబరు 2వ తేదీ జీతముతో కూడిన సెలవు దినముగా ప్రకటించవలసిందిగా భారత ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసిందని కార్మిక, ఉద్యోగకల్పన మంత్రిత్వశాఖ పత్రికా ప్రకటనలో వెల్లడి చేసింది. ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది:

భారత ప్రభుత్వము పారిశ్రామిక సంస్థలలో ఉన్న తమ అధికారులకు ఇటువంటిదే ఆదేశము జారీచేసింది. అంతేకాక యీ జాతీయ దినాన్ని జీతముతో కూడిన సెలవుదినముగా ప్రకటించి ఇతర యజమానులుకూడా తమతో సహకరించగలరని ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఈ సందర్భానికి కల అధిక ప్రాధాన్యము దృష్ట్యా అనేక పారిశ్రామిక సంస్థలు అక్టోబరు 2వ తేదీని ప్రతి ఏడూ మామూలుగా ఇచ్చే సెలవులలో ఒకటిగా ఇంతకుముందే నిర్ణయించి ఉంటాయని ప్రభుత్వము విశ్వసిస్తున్నది ఇలా నిర్ణయించని సంస్థలు ఏమైనా ఉంటే అవి అక్టోబరు 2వ తేదీని జీతముతో కూడిన అదనపు సెలవు దినముగా (మరొక రోజుకు బదులుగా ఇచ్చే సెలవుగా కాకుండా) పరిగణించగలరని ప్రభుత్వము ఆశిస్తున్నది.

——

అనంతపురం జిల్లాలో క్షామ పరిస్థితులు

వ్యవసాయ మంత్రి వివరణ

హైదరాబాదు, సెప్టెంబర్ 17

అనంతపురం జిల్లాలోని రెండు తాలూకాలలో యేర్పడ్డ క్షామ పరిస్థితులకు సంబంధించిన సమాచారము రాష్ట్ర ప్రభుత్వానికి చేరిందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నిన్న పత్రికా విలేఖరులకు తెలియచేశారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖాధికారికి యీ సమాచారం గురించి పూర్తి వివరాలు అందచేయ వలసిందని మూడు రోజుల క్రితం సూచించటం జరిగిందని వ్యవసాయ మంత్రి చెప్పారు. సివిల్ సరఫరాశాఖ డైరెక్టర్‌ను కూడ ఆ ప్రాంతాలలో పర్యటించి వివరాలు సేకరించవలసిందని ప్రభుత్వం ఆదేశించిందన్నారాయన. రాయలసీమ ప్రాంతానికి చెందిన యితర జిల్లాలలోని పరిస్థితులు మామూలుగానే వున్నట్లు ప్రభుత్వానికి తెలుపబడిందని వ్యవసాయ మంత్రి శ్రీరామచంద్రారెడ్డి వివరించారు.

క్షామపరిస్థితులను పరిశీలించివాటిని నిర్దుబాటు చేసేబాధ్యత రెవెన్యూశాఖదని క్షామానికి గురి అయిన ప్రాంతాలలో చౌక బియ్యం డిపోలను వ్యవసాయ శాఖ యే ర్పాటు చేస్తుందని, తమ శాఖ యీ సందర్భములో ఎన్ని డిపోలనయినా ఆ ప్రాంతాలలోతెరచుటకు సిద్ధంగావున్నదనిఆయనతెప్పారు. నిరుడు యీ యేడు అనంతపురం జిల్లాలో వర్షాలుపడలేదని వ్యవసాయ మంత్రిఅన్నారు రాష్ట్రంలోనిమిగతా జిల్లాలలోని పంటలు తృప్తికరముగా వున్నట్లు రిపోర్టులుఅందాయని ఆయన వివరించారు.

——

మునిసిపల్ వ్యవహారాలశాఖమంత్రి శ్రీ యం. నర్సింగరావు 1961 సెప్టెంబరు 19 వ తేదీన ఉదయము 8-30 గంటలకు బయలుదేరి సదాశివపేట, సంగారెడ్డి, జోగిపేటలకు వెళ్ళి ఆదే రోజు రాత్రి 8-30 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

స్కాలర్‌షిప్‌ల కొరకు రు.లక్షా 40 వేలు కేటాయింపు

హైద్రాబాద్ జిల్లా పరిషత్ 4వ స్థాయీసంఘంచే

హైద్రాబాద్, సెప్టెంబర్ 17

హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ కె. వాసుదేవరావు అధ్యక్షతన నిన్న జరిగిన జిల్లా పరిషత్తు కాలుగవ స్థాయీసంఘ సమావేశంలో 4వ షెడ్యూలు కింద చెందిన 2 బ్లాకులలో మంచినీటి సరఫరా పథకం అమలు జరుపుటకు 1 లక్ష రూపాయలు మంజూరు చేయబడినవి. ఈ మొత్తంనుంచి రాజేంద్రనగర్‌కు రు. 20 వేలు, విజారాబాదుకు రు. 10 వేలు, హయాత్‌నగర్‌కు రు. 25 వేలు, మేడ్చల్‌కు రు.20 వేలు, పర్గి వాన్ బ్లాక్ ప్రాంతమునకు రు. 25 వేలు యివ్వబడతాయి.

స్కాలర్‌షిప్‌లు యివ్వడానికై రు. 1 లక్షా 40 వేలు ప్రత్యేకించబడ్డాయి. సమావేశానికి హాజరైనవారిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి మామిడి సుశీలాదేవి గంకలరు

సమావేశంలో ఆంధ్ర ప్రాంతమందు అమలుపరచబడుతున్న ఎడ్యుకేషనల్ రూల్సును తెలంగాణా ప్రాంతానికి వర్తింపచేసే విషయమై సభ్యులు చర్చించి వీటిని ఈ ప్రాంతంలోకూడ అమలుపరచవచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ వీటిని యిక్కడ వర్తింపచేయుటకై తగుచర్యలు తీసుకోవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లాలోని 8 పంచాయతీ సమితి బ్లాకులలోని 9 హరిజన కుటుంబాలకు గృహవసతి కల్పించుకొనుటకై రూ. 82 వేలు ఆర్థిక సహాయం చేయుటకు సభ్యులు నిశ్చయించారు. జిల్లాలోని 8 పంచాయతీ సమితి బ్లాకులకు తమ ప్రాంతాలలో విద్యాసౌకర్యాలు కల్పించుటకు విడివిడిగా తలా వెయ్యి రూపాయలను స్థాయీసంఘం మంజూరు చేసింది. వర్గి వాన్ బ్లాక్‌ప్రాంతానికి ఒక వెయ్యి రూపాయలు కేటాయిస్తూ, జంటనగరాల కొరకు ఖర్చు పెట్టుటకై రూ. 9 వేలు జిల్లాపరిషత్తు అజమాయిషీలో వుంచుటకు స్థాయీసంఘ సభ్యులు నిశ్చయించారు.

వీటితోపాటు లక్ష్మీనగర్ హౌసింగ్ కాలనీలో విద్యుచ్ఛక్తి, మురుగునీరు పారుదల, రహదారి సౌకర్యములు కల్పించుటకు రూ. 8,920లను స్థాయీసంఘం మంజూరుచేసింది. జిల్లా పరిషత్తు ఆధ్వర్యంలో నిర్వహించబడే ఉన్నత పాఠశాలలలో అదనపు పదవులు యేర్పాటుచేసే ప్రతిపాదనను సభ్యులు ఆమోదించారు. వికారాబాద్, వర్గి, మేడ్చల్, పంపాబాద్, శంకర్‌పల్లి, మెదుమూరు, మోమిన్‌పేట, పేదులబాసుల్లోని హైస్కూళ్ళను 1961-62 సంవత్సరములో హయ్యర్ సెకండరీ స్కూళ్ళుగా రూపొందించవలసిందని రాష్ట్ర విద్యాశాఖాధికారికి సమావేశములో సిఫార్సు చేయబడినది.

(ఎ ఎన్. ఎస్.)

కరీంనగరం జిల్లాలో శ్రీ మహారుద్రయాగం

కరీంనగరం, సెప్టెం 17

కరీంనగరం తాలూకా గట్టుదుద్దెనపల్లిలో (రోడ్డు ప్రక్కనే) శ్రీ ప్రసన్నాంజనేయ దేవస్థానమందు అష్టగ్రహ కూటమి శాంతికి లోకకళ్యాణార్థమై బ్రహ్మాండంగా శ్రీమహారుద్రయాగము 18 సెప్టెంబరు నుండి శ్రీ సచ్చిదానంద పరంపర శ్రీశ్రీ పరమహంస శాంతానంద యోగీశ్వరుల వారి ఆధ్వర్యమున జరుపబడుచున్నది

ప్రతిదినము ప్రభాతభేరి, సుప్రభాతము, గీతాపారాయణము, నవరాత్రోత్సవము, జపహోమములు, వేదపారాయణ, భాగవత, భారత, రామాయణ, పురాణపారాయణము, హవనము, హరికథా కాలక్షేపము తదితర సాంస్కృతిక, పౌరాణిక, ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహింపబడుచున్నవి. ప్రతిరోజూ వేలకొలది బీదలకు అన్నదానముకూడ చేయబడుచున్నది. గవర్నర్ శ్రీ ఖీంసేన్ సచార్ యీ మధ్య యిచటికి వచ్చినపుడు రు. 20 విరాళం యిచ్చారు. యాగము యీనెల 25 వరకు కొనసాగింపబడుతుంది. — —

ఎలక్ట్రికల్ సూపర్ వైజర పరీక్షలు

హైదరాబాదు, సెప్టెం 17

ఆంధ్ర ప్రదేశ్ ఎలక